
ప్రజాశక్తి విజయవాడ

బుధవారం జనవరి-3 2018

12 పేజీలు



దుర్గగుడిలో అర్ధరాత్రి తాంత్రిక పూజలపై

హైడ్రామా

- దేవాదాయ మంత్రి ఆగ్రహం
- అనుమానిత వ్యక్తిని విచారించిన పోలీసులు
- ఘటనపై ఆలయ ఇఒ సూర్యకుమారి వివరణ
- మాట మార్చిన ఆలయ అర్చకుడు, ఇఒ



పోలీసు విచారణలో అర్చకుడు రాజా

ప్రజాశక్తి - ఇంద్రకీలాద్రి

దుర్గగుడిలో అర్ధరాత్రి సమయంలో తాంత్రిక పూజలు నిర్వహించిన ఘటనపై మంగళవారం హై డ్రామా నడిచింది. ఈ ఘటనపై దేవాదాయ మంత్రి, ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఆలయంలో అనుమానిత వ్యక్తిని మంగళవారం వన్‌టౌన్ పోలీసులు విచారణ చేశారు. నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు వన్‌టౌన్ సిఐ కాశీ విశ్వనాధ్ ఆ అనుమానిత వ్యక్తి రాజాను విచారించారు. ఆయన వాంగూల్మం తీసుకున్నారు. అయితే ఆయన పోలీసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని తెలిసింది. పోలీసులు రాత్రి 10 గంటల నుండి అర్ధరారతి ఒంటి గంట వరకు ఉన్న వీడియోను చూపాలని అడిగినా దేవస్థానం సిబ్బంది మిగతా 4లో

మండలాల విభజన...

గెజిట్ విడుదలకు ఉత్తర్వులు

నాలుగు మండలాలుగా అర్బన్ విభజన - 30 రోజుల్లో అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ ప్రతినిధి

నవ్యాంధ్ర రాజధాని ప్రాంతం విజయవాడ అర్బన్ మండలం విభజన ప్రక్రియ వేగవంతమైంది. మండల విభజనకు గెజిట్ విడుదల చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ వెంటనే గెజిట్ నోటిఫికేషన్ ప్రకటించాల్సి ఉంది. విభజనకుగాను నాలుగు మండలాల జనాభా, భౌగోళిక విస్తీర్ణం తదితర వివరాలతో నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఈ నోటిఫికేషన్‌పై నెల రోజులపాటు అభ్యంతరాలను స్వీకరిస్తారు. అభ్యంతరాలుంటే వాటిని పొందుపరుస్తూ నెల రోజుల తరువాత జిల్లా అధికార యంత్రాంగం నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. ఆ నివేదికను పరిశీలించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైతే మార్పులు, చేర్పులను సూచిస్తుంది. లేకుంటే యథాతథంగా ఉంచుతూ జిఒ విడుదల చేస్తుంది. అర్బన్ కాస్తా నాలుగు మండలాలుగా మారుతుంది. ప్రభుత్వం పరిశీలించి సూచించిన మండలాలు వివరాలిలా ఉన్నాయి. విజయవాడ తూర్పు (పటమట), విజయవాడ సెంట్రల్ (గాంధీనగర్), విజయవాడ నార్త్ (అజిత్‌సింగ్‌నగర్), విజయవాడ పశ్చిమ (భవానీపురం) మండలాలుగా అర్బన్ మండలాన్ని విభజించనున్నారు. విజయవాడ తూర్పు మండలం భౌగోళికంగా 21.77 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో అతిపెద్ద మండలంగా ఏర్పాటు కానుంది. పశ్చిమ మండలం భౌగోళికంగా 1212 చదరపు కిలో మీటర్లతో తక్కువ విస్తీర్ణం కలిగి ఉన్నా జనసాంద్రత మాత్రం అత్యధికంగా 3 లక్షల 02 వేల 076 మందితో ఏర్పడుతుంది.

1.విజయవాడ తూర్పు మండలం

తూర్పు నియోజకవర్గంలోని 12 కార్పొరేషన్ డివిజన్లతో ఏర్పాటు కానుంది. పటమట కేంద్రంగా కార్యాలయం ఏర్పాటవుతుంది. మొగల్రాజపురం, గుణదల, పటమట ప్రాంతాల్లోని 12 డివిజన్లు, మాచవరం, పటమట పోలీసు స్టేషన్ల పరిధిలోని ప్రాంతం ఈ కార్యాలయం పరిధిలోకి వస్తాయి. డివిజన్ల వివరాలు : 1, 2, 3, 4, 6, 7, 8, 9, 10, 11, 12, 14 (ఈ డివిజన్‌లన్నీ పూర్తి స్థాయిలో తూర్పు మండలంలో ఉంటాయి). విస్తీర్ణం : 21.77 చదరపు కిలోమీటర్లు. జనాభా 2 లక్షల 31 వేల 725 మంది.

2.విజయవాడ సెంట్రల్ మండలం

గాంధీనగర్ కేంద్రంగా ఉంటుంది. (ప్రస్తుతం ఉన్న తహాశీల్దార్ కార్యాలయం). విజయవాడ తూర్పు, సెంట్రల్ నియోజకవర్గాల పరిధిలోని 18 కార్పొరేషన్ డివిజన్లను మిగతా 4లో

అధికార టిడిపిలో అవినీతి అక్రమాలు 4లో

ఆడపిల్లలకు ఆదిగురువు సావిత్రిబాయి పూలే 7లో

జన్మభూమి ప్రారంభం

లబ్ధిదారులకు పింఛన్లు, కార్డులు పంపిణీ



విజయవాడ రూరల్‌లో లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి ఉమా

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ ప్రతినిధి

కృష్ణాజిల్లా వ్యాప్తంగా మంగళవారం ఐదో విడత జన్మభూమి – మావూరు కార్యక్రమాలు జరిగాయి. ప్రజలకు అందిస్తున్న పెన్షన్లు, రేషన్‌కార్డులు, స్కాలర్‌షిప్‌లు, ఇళ్ల మంజూరు, చంద్రన్న బీమా వంటి పథకాల గురించి వివరిస్తూ లబ్ధిదారులకు వేదికపైనా అందించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉదయం 9 గంటలకే కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి, చందర్లపాడు మండలం కూనయ్యపాలెం, కంకిపాడు మండలం పునాదిపాడు తదితర ప్రాంతాలలో పాల్గొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా క్లైమ్స్ అందించారు. న్యాయ, యువజన, క్రీడా శాఖల మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నం మున్సిపాలిటిలోని 1, 2, 3, 4 వార్డులలోను, మచిలీపట్నం రూరల్ పెద్దపట్నం, విజయవాడ రూరల్ కానూరులలో జరిగిన జన్మభూమి కార్యక్రమాలలో పాల్గొన్నారు. వివిధ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు వాటిని అందించారు. వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ కైకలూరు మండలం వామవరప్పాడు, తామరకొల్లు, మండవల్లి గ్రామాలలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పథకాలను వివరించారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ సిహెచ్.రామానుజయ కలిదిండి మండలం కోచెర్ల గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పెనమలూరు, నందిగామలలో నిర్వహించిన జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో పాల్గొని పథకాల విశిష్టతను ప్రజలకు వివరించారు. జాయింట్ కలెక్టర్ విజయ్‌కృష్ణన్ అడవినెక్కలం గ్రామంలోను, నూజివీడు మున్సిపాలిటీ పరిధిలో 1, 30 వార్డులలోను మిగతా 4లో

సెంట్రల్ నియోజకవర్గంలోని 53వ డివిజన్‌లో వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి జీవనోపాధికోసం తోపుడు బండిని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే సొంత నిధులు రూ.20 వేలతో తోపుడు బండిని అందజేసి మాట్లాడారు. నియోజకవర్గంలో పేద, బలహీన వర్గాల వారు ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయంతో అభివృద్ధి సాధించాలని కోరారు.

షాపు తెరవరు... సరుకులివ్వరు...



పెజ్జోన్ పేటలో మూసివేసి ఉన్న చౌక ధరల దుకాణం

ప్రజాశక్తి - గాంధీనగర్

ప్రతి నెల ఒకటో తేదీ నుంచి 15 వరకు ప్రభుత్వ చౌకడిపోల ద్వారా సరుకులు పంపిణీ చేయాలనే నిబంధనలున్నాయి. సంబంధిత డీలర్లు ఆ నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు స్థానికంగా వినిపిస్తున్నాయి. జనవరి నెల ప్రారంభమై రెండు రోజులు గడుస్తున్నా డీలర్లు దుకాణాలు తెరవలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ తలపెట్టిన చంద్రన్న సంక్రాంతి కనుకలు కూడా ఈ నెల బియ్యంతో పాటు అందించాల్సి ఉంది. సర్కిల్ ఒకటిలో 142 డిపోల్లో సుమారు 90 వేల కార్డులున్నాయి. సర్కిల్ రెండులో 125 డిపోల్లో సుమారు లక్ష కార్డులున్నాయి. ఇటీవల ఏర్పాటు చేసిన మూడో సర్కిల్లో 118 డిపోల్లో సుమారు 80 వేల కార్డులున్నాయి. మొత్తం 2 లక్షల 70 వేల కార్డులకు 30 శాతం మంది క్రిస్మస్ చేసుకునే వారున్నారని అధికారులు గతనెల 20 నుంచి కానుకలు డిపోలకు తరలించారు. వారికి గత నెల 23 నుంచి 26 వరకూ క్రిస్మస్ కానుకలు పంపిణీ కేవలం 20 శాతం కూడా జరగలేదని తెలుస్తోంది. ఈ నెలలో ఇప్పటికే రెండు రోజులు గడిచిపోయాయి. సంక్రాంతి పర్వదినం 15 కి మూడు రోజుల ముందు ప్రారంభం అవుతుంది. దీంతో మిగిలిన 80 శాతం పదిరోజుల్లో పంపిణీ జరగాల్సి ఉంది. జనవరి ఒకటి నుంచి నగరంలో వరసగా డివిజన్‌లలో జరుగుతున్న జన్మభూమి మాఊరు కార్యక్రమానికి డీలర్లను తరలించి సభ సక్సెస్ చేసేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులకు ఆదేశించినట్టు తెలుస్తోంది. మంగళవారం చౌక దుకాణాలు తెరిచి లేవని అధికారులను ప్రజాశక్తి వివరణ కోరగా సర్వర్ పని చేయలేదని చెప్పుకొచ్చారు.



గుర్తింపు పత్రాన్ని చూపుతున్న యాజమాన్యం, తదితరులు

అమృతసాయి ఇంజినీరింగ్ కళాశాలకు యుజిసి గుర్తింపు

విజయవాడ : అమృతసాయి ఇంజినీరింగ్‌కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) వారు 12 (బి) గుర్తింపు ఇచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శశిధర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కళాశాలలోని సౌకర్యాలైన ఇంజినీరింగ్ ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీ, విద్యార్థుల ఉద్యోగాల ఎంపికలు, ప్రతి సబ్జెక్టులోనూ నిష్ణాతులైన ప్రొఫెసర్స్, జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రాజెక్టు ఎక్స్‌పోలలోని విద్యార్థులు రూపొందించిన పలు ప్రాజెక్టులకు వచ్చిన బహుమతుల పట్ల సంతృప్తి చెంది గుర్తింపు ఇచ్చినట్లు తెలిపారు. జాతీయ, యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుచుకున్న మెడల్స్, కళాశాలలో నిర్వహిస్తున్న వర్క్‌షాపులు, సెమినార్‌లు, విద్యార్లుకు కమ్యూనికేషన్ స్కిల్స్‌లో శిక్షణ ఇచ్చేవారమని పేర్కొన్నారు. ప్రాంగణ ఎంపికల కోసం ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా శిక్షణ మొదలగువాటిని పరిశీలించి ఈ గుర్తింపు ఇచ్చారని వివరించారు. ఈ గుర్తింపు ఇచ్చేందుకు కృషి చేసినా విద్యార్థులకు, తల్లిదండ్రులకు, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

నేడు నగరంలో జన్మభూమి జరిగే డివిజన్లు...

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ నగరంలో జన్మభూమి రెండో రోజు (బుధవారం) మూడు నియోజకవర్గాల పరిధిలో పలు చోట్ల నడుస్తుంది. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్ మల్లిఖార్జునపేట కమ్యూనిటీ హాలులో ఉదయం 10 గంటలకు 'జన్మభూమి – మా ఊరు' కార్యక్రమం ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 12 గంటలకు 38వ డివిజన్ చేపలమార్కెట్ వెనుక శిల్ప ఆశ్రమం రోడ్డులో నడుస్తుంది. నోడల్ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఇఇ) కె. కోటేశ్వరరావు పర్యవేక్షణలో టీమ్ లీడర్ ఎం రవికుమార్, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన గ్రామ సభ జరుగుతుంది.

సెంట్రల్ నియోజకవర్గంలోని 45వ డివిజన్ మధురానగర్ రిజర్వాయర్ కాంపౌండ్‌లో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. 46వ డివిజన్ ముత్యాలంపాడులోని జిఎస్ఆర్ మునిసిపల్ స్కూల్‌లో ఉదయం 11.15 గంటలకు ప్రారంభం అవుతుంది. 1వ డివిజన్ సంగం రోడ్డులోని మర్రి చెట్టు సెంటర్‌లో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. నోడల్ అధికారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఇఇ) జె శ్రీనివాస్ పర్యవేక్షణలో టీమ్ లీడర్ పి.గంగరాజు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన సభలు జరుగుతాయి.

తూర్పునియోజకవర్గంలోని 10వ డివిజన్ పప్పుల సెంటర్‌లోని శ్రీనివాస కళ్యాణమండపంలో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుంది. 24వ డివిజన్ శివశంకర్‌పురంలోని ఎస్‌విఆర్‌ఎంసిహెచ్ స్కూల్‌లో జన్మభూమి కార్యక్రమం నడుస్తుంది. నోడల్ అధికారి ఎం ఐజాక్ ప్రభాకర్ పర్యవేక్షణలో టీమ్ లీడర్‌లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఎస్ సుహాసిని, కె. కోటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన నడుస్తుంది. ఆయా డివిజన్ల పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని నగర కమిషనర్ జె.నివాస్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు.

వైద్య విధానానికి తూట్లు పొడుస్తున్న కేంద్రం : ఐఎంఏ



ఆందోళన చేస్తున్న వైద్య విద్యార్థులు, వైద్యులు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

దేశంలో కేంద్ర ప్రభుత్వం అలోపతి వైద్యానికి తూట్లు పొడిచేలా నిర్ణయాలు తీసుకోవడం సిగ్గుచేటని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ చాప్టర్ అధ్యక్షులు డాక్టర్ ఎంఎస్‌సి బోస్ విమర్శించారు. గవర్నర్‌పేటలోని ఐఎంఎ హాల్లో మంగళవారం కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టన్ను నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును నిరసిస్తూ ప్రెస్‌మీట్‌ను ఏర్పాటు చేశారు. అంతకుముందు వైద్య కళాశాల ముందు వైద్య విద్యార్థులతో బిల్లును వ్యతిరేకిస్తూ వందలాది మంది వైద్యులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వైద్య విభాగంలో నేషనల్ మెడికల్ కౌన్సిల్‌ను రద్దు చేసి మెడికల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా, దానిలోని విధివిధానాల కారణంగా దేశంలో వైద్య పేదలకు కరువయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. నాలుగన్నర సంవత్సరాలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి వైద్య విద్యను అభ్యసించిన విద్యార్థులు ఈ బిల్లు కారణంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందని వాపోయారు. అసోసియేషన్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పి.వి.రమణమూర్తి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా మంగళవారం దేశవ్యాప్తంగా ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకూ ఒపి వైద్యసేవలను నిలిపివేశామన్నారు. ఈ బిల్లు కారణంగా ఆయుర్వేదం, హోమియో విద్యార్థులు ఒక సంవత్సరం ప్రభుత్వం నిర్వహించే బ్రిడ్జి కోర్స్ నిర్వహించి వారికి ఎంబిబిఎస్ విద్యార్థులతో సమానంగా సర్టిఫికెట్లు అందించారను కోవడం శోచనీయమన్నారు ప్రధానంగా ఎంబిబిఎస్ విద్యార్థులకు తిరిగి ప్రతిభా పరీక్షను నిర్వహించేలా ఈ బిల్లు దోహదపడుతుందని పేర్కొన్నారు. నేడు ప్రజల అవసరాలకు అనుగుణంగా నామమాత్రంగా ఉన్న వైద్యులు నేడు మరింతగా దిగజారే ప్రమాదముందన్నారు. జూనియర్ వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ స్వామి మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కమిషన్ బిల్ 2017ను నిరసిస్తూ వైద్య విద్యార్థులు భారీ ర్యాలి నిర్వహించి బిల్లు దిష్టిబొమ్మను దగ్ధం చేశామన్నారు. బిల్లు కారణంగా ఎంబిబిఎస్ సీట్లు ప్రభుత్వ ఆధీనం నుండి ప్రయివేటు పరం అయ్యే ప్రమాదముందని అన్నారు. నాణ్యమైన వైద్యవిద్య, వైద్యం కూడా కరువయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. ప్రభుత్వం వైద్య విషయాల్లో తమ విధి విధానాలను మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ రఫీక్ సంఘ్వీ డాక్టర్ ఎం.రవీంద్రనాథ్, డాక్టర్ మల్లికా బోయపాటి, డాక్టర్ వి.రాంప్రసాద్, డాక్టర్ పిఎంసి నాయుడు, విద్యార్థి సంఘం నాయకులు మౌళీకృష్ణ, అనురాగ్‌రెడ్డి, బద్రి పలువురు వైద్యులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కార దిశగా గ్రామ సభలు

ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్‌రావు, బొండా ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ

తూర్పు నియోజక వర్గంలోని 9వ డివిజన్ స్కావెంజర్స్ కాలనీ కమ్యూనిటీ హాలులో స్థానిక కార్పొరేటర్, నగర మేయర్ కోనేరు శ్రీధర్ అధ్యక్షతన మంగళవారం 'జన్మభూమి– మా ఊరు' కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా జన్మభూమి కార్యక్రమం ప్రతిజ్ఞ చదివించారు. రేషన్‌కార్డులు, పండుగల సందర్భంలో ప్రభుత్వం అందిస్తున్న చంద్రన్న కానుకలతో పాటుగా స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ. 7.5 లక్షల లింకేజి రుణాలు అందజేశారు. పెన్షన్ కోసం 21, ఇళ్ల కోసం 117, రేషన్ కార్డుల కోసం 60 మంది దరఖాస్తు చేసుకున్నారు. 7వ డివిజన్‌లో జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ దోమకొండ జ్యోతి అధ్యక్షత వహించారు. గ్రామ సభలో నగర కమిషనర్ జె.నివాస్ పాల్గొని మాట్లాడారు. పెన్షన్స్ కోసం 36, ఇళ్ల కోసం 162, రేషన్ కార్డుల కోసం 118 మంది డివిజన్‌లో దరకాస్తు చేసుకున్నారు. సెంట్రల్ నియోజక వర్గంలోని 42వ డివిజన్ కందుకూరి కళ్యాణమండపంలో స్థానిక కార్పొరేటర్ ముప్పావెంకటేశ్వరరావు అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ప్రజల సమస్యల పరిష్కార దిశగా ఈ సభలు నడుస్తాయన్నారు. అధికారులు కూడా ప్రజల నుంచి వస్తున్న దరఖాస్తుల సమస్యలను పరిష్కరించాలన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు రూ.7.5 లక్షల లింకేజి రుణాలను పంపిణీ చేశారు. 97 రేషన్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. పెన్షన్ కోసం 16, ఇళ్ల కోసం 90, రేషన్‌కార్డుల కోసం 61 మంది దరఖాస్తు చేసుకున్నారు. గ్రామ సభలో ఎమ్మెల్యే బొండా చిన్నారులచే అక్షరభ్యాసం చేయించారు. 44వ డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ వాటర్ ట్యాంక్‌లో స్థానిక కార్పొరేటర్ కాకుమల్లిఖార్జునయాదవ్ అధ్యక్షతన గ్రామ సభ జరిగింది. ఎమ్మెల్యే బొండా ఉమ, స్పెషల్ ఆఫీసర్ అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్టు) నరసింహమూర్తి పాల్గొన్న ఈ కార్యక్రమంలో మూడు స్వయం సహాయ సంఘాల వారికి రూ.10 వేల చొప్పున రూ. 30 వేలు బ్యాంక్‌లింకేజి రుణాలు అందజేశారు. అభయ హస్తం కింద ఒక్కొక్కరికి రూ. 1200 చొప్పున 16 మందికి స్కాలర్‌షిప్‌లు రూ. 19, 200 పంపిణీ జరిగింది. 110 మందికి రేషన్‌కార్డులను పంపిణీ చేశారు.



ప్రతిజ్ఞ చేస్తున్న బొండా ఉమా, సభనుద్దేశించి మాట్లాడుతున్న గద్దె రామమోహన్

పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు

ప్రజాశక్తి - గాంధీనగర్

రైలు ప్రయాణికుల రద్దీ నివారించేందుకు పలు రైళ్లకు అదనపు బోగీలు ఏర్పాటు చేస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారి ఎం.ఉమాశంర్ కుమార్ తెలిపారు. ఈ నెల 1 నుంచి నెలాఖరు వరకు ఈ కింద పేర్కొన్న రైళ్లకు ఒక్కో బోగీని అదనంగా ఏర్పాటు చేస్తున్నారు. రైలు నాందేడ్ 17618/17 ముంబాయి, గుంటూరు 12747/48 వికారబాద్, హైదరాబాద్ 17256/55 నర్సాపూర్, హైదరాబాద్ 17230/29, త్రివేండ్రం, సికెంద్రాబాద్ 12796/95 – 07757/58 విజయవాడ, తిరుపతి 17417/18 సాయినగర్, నాగర్‌సోల్ 07417/18 తిరుపతి, తదితర రైళ్లకు రాక పోకల్లో ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

హైదరాబాద్ - కాకినాడ మధ్య నాలుగు ట్రిప్పులు

ప్రయాణికుల రద్దీ నివారించేదుకు హైదరాబాద్ – కాకినాడ మధ్య నాలుగు ట్రిప్పులు నడుపుతున్నట్టు తెలిపారు.07001 రైలు ఈ నెల 9,11 తేదీల్లో రాత్రి 8.50 గంటలకు హైదరాబాద్‌లో బయల్దేరి ఆ మరునాడు ఉదయం 8 గంటలకు కాకినాడ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 07002 రైలు ఈ నెల 10,12 తేదీల్లో రాత్రి 7.30 గంటలకు కాకినాడలో బయల్దేరి, ఆ మరునాడు ఉదయం 9 గంటలకు హైదరాబాద్ చేరుతుంది. సికిద్రాబాద్, నల్గొండ, మిరియాలగుడ, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్‌లో మాత్రమే ఆగుతుందని టికెట్ బుక్ చేసుకోగలరని ఉమాశంకర్ కుమార్ తెలిపారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు

నాయీ బ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలివ్వాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

నాయీబ్రాహ్మణులకు సబ్సిడీ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆలేటి విఠల్‌రావు డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణ ఫెడరేషన్ రుణాలు మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రారంభంలో హడావుడి చేసిన ప్రభుత్వ పెద్దలు మూడేళ్లయినా ఫెడరేషన్ రుణాలు ఇప్పించలేకపోయారన్నారు. టిడిపికి నాయీబ్రాహ్మణుల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. నాలుగేళ్ల చంద్రబాబుపాలనలో క్షౌరవృత్తిదారులకు సబ్సిడీ రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవనివన్నారు. టిడిపి రాష్ట్రంలో నాయీబ్రాహ్మణులకు మొండిచేయి చూపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నాయీబ్రాహ్మణులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. లేని పక్షంలో తాము ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం ఇబ్రహీంపట్నం నాయీబ్రాహ్మణ క్షౌరవృత్తిదారుల సంఘం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేదూరి వెంకటేశ్వరరావు, బిసి సంఘం నాయకులు నిడుముక్కల శివశంకర్‌రావు, శృంగారపు బాబూరావు, బాగ్యారావు, వెంకటప్పయ్య, వెంకటేశ్వరరావు, శ్రీను, రాయపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విమానాశ్రయ విస్తరణలో
కొలిక్కి రాని నిర్వాసితుల ఇళ్ల స్థలాలు

ప్రజాశక్తి - గన్నవరం

విమానాశ్రయం విస్తరణలో ఇళ్లు పోతున్న వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు కేటాయించే వ్యవహారం నేటికీ కొలిక్కి రాలేదు. రెవెన్యూ అధికారులు ఇదిగో స్థలం చూశామని చెబుతూ కాలం గడిపేస్తున్నారనే విమర్శ ఉంది. కష్టపడి కట్టుకున్న ఇళ్ల తీసుకుంటే నివాశితులు వీధుల్లో పడాల్సిందేనన్న భయం జనాల్లో ఉంది. దావాజిగూడెం పరిధిలోనే పొలాలు తీసుకుని ఇళ్లు కట్టించి ఇవ్వాలని, అలా కాకుండా ఏదో కొంత పరిహారం చెల్లించి, వేరొక గ్రామంలో స్థలాలు ఇచ్చి చేతులు దులుపుకోవాలని అనుకుంటే కుదరదని నివాశితులు చెబుతున్నారు.దీనికి తోడు ప్రస్తుతం భూముల రేట్లు విపరీతంగా పెరగడంతో పేదలు సెంటు భూమికొనలేని దుస్థితి నెలకొంది. పక్కా ఇళ్లు కూడా కట్టలేని రోజులొచ్చాయి. ఈ పరిస్థితిలో ఇళ్లను విస్తరణ నుంచి పూర్తిగా మినహాయిస్తే బాగుంటుందనే వాదనుంది. అధికారులు ఏం చేస్తారనేది తెలియకుండా ఉంది. మండలంలోని దావాజిగూడెం, రాజీవ్‌నగర్, కేసరపల్లి, అజ్జంపూడి,అప్పారావుపేట గ్రామాల్లో 182 ఇళ్లుపోతున్నాయి. గృహాలు కోల్పోతున్న వారిలో ఎక్కువ దళితులున్నారు. వీరంతా రెక్కలు ముక్కలు చేసుకుని తల్లిదండ్రులు ఇచ్చిన స్థలాల్లో ఇళ్లు కట్టుకున్నారు. తిన్నా.. తినకపోయినా.. ఇళ్లలో ఉంటున్నారు. వీరికి ఇల్లే మిగిలిన ఆస్తి. అది కూడా విస్తరణలో పోతే ఎక్కడికి పోవాలో తెలియని పరిస్థితి. ప్రభుత్వం స్థలం తీసుకుని రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం కొంత మందికి పరిహారం బ్యాంకు ఖాతాల్లో వేశారు. రాజీవ్‌నగర్ ఏరియాలో పేదలకు పరిహారం వేయలేదు. అందంతా ప్రభుత్వం ఇచ్చిన స్థలాలు కావడంతో ఇళ్ల వరకు కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లుగా చెబుతున్నారు. ఇంతకీ నిర్వాశితులకు ఎక్కడ స్థలాలు ఇస్తారనేది నేటికీ తెలియని పరిస్థితి ఉంది. మా గ్రామంలోనే భూములు కొనుగోలు చేసి ఇళ్లు కట్టించివ్వాలని వారంటున్నారు. అప్పటిదాకా ఇళ్లు ఖాళీ చేయమని స్పష్టంచేస్తున్నారు.

స్థలంతో పాటు పక్కా ఇళ్లు కట్టించాలి : ఏసురత్నం

విస్తరణలో ఇళ్లు పోయే వారికి సమానంగా స్థలం, వేరొక చోట ఇల్లుకట్టించాలి. అదీ గ్రామానికి ఆనుకుని ఉండాలి. అందులో పక్కా ఇ ళ్లు కట్టించి అప్పగించాలి. అసలు ఇళ్లను మినహాయిస్తే ఎవరికీ ఇబ్బందులు లేకుండా పోతాయి.

రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం

స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడాప్రాంగణంలో మంగళవారం రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ సీనియర్ అంతర్ జిల్లా పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి తిమ్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైలవరంలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపి తమ జిల్లాలకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. గురువారం వరకూ ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈపోటీలకు కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేశామన్నారు. మాజీ డిఎస్‌డిఒ శాప్ ప్రతినిధి సుధాకర్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సతీష్, కోచ్ ఫిరాజుద్దీన్ హజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఎపి ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరు గుతున్న పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు ఈపోటీలకు హాజరయ్యారు. అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల నుండి క్రీడాకారులు పోటీలలో పాల్గొనేందుకు వచ్చారని వెంకటేశ్వరరావు తెలిపారు. మొదట లీగ్ దశలో, ఆ తర్వాత నాకౌట్ పద్ధతిలో జరుగుతాయన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తిమ్మారెడ్డి

11 మంది పందెం రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి - కంకిపాడు

కోడి పందేలు నిర్వహిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు మంగళవారం పోలీసులు తెలిపారు. తెన్నేరు గ్రామంలో కోడి పందేలు నిర్వహిస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులు దాడులు నిర్వహించి 11 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు కోడి పుంజులు, రూ.7040 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కంచికచర్ల: కంచికచర్ల భావనా థియేటర్ సమీపంలో మంగళవారం రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. కంచికచర్లకు చెందిన టి నరసింహారావు, మాడుగుల దేవయ్య, ఉప్పతల సాయిలకు గాయాలు కావడంతో 108లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జాతీయ రహదారిపై ఎస్ఐ లోవరాజు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు వంటి వాహనాలను నిలుపుదలచేసి రికార్డులను, లైసెన్సులను తనిఖీ చేశారు. అవి లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించన వాహనదారులకు దానియొక్క ప్రాధాన్యతను వివరించారు. జరిగాయి. వీరిలో ప్రతిభ కల్గిన విద్యార్థులను గుర్తించి డివిజన్,జిల్లా,రాష్ట్ర స్థాయి గేమ్స్‌లో పాల్గొన్నటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పోటీల్లో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


రోడ్డు ప్రమాదాలపై అవగాహనుండాలి

ప్రజాశక్తి-మండవల్లి

విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని మండవల్లి ఎస్సై చంటిబాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లోకుమూడి గురువులో ఉన్న వికాస్ విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు ప్రాణాన్ని ఒక హెల్మెట్ కాపాడుతుందని తెలిపారు. చిన్న హెల్మెట్ అనే భావన మాని ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలుసుకోవాలన్నారు. అంతే కాకుండా మద్యం తాగి వాహనాలు నడపరా దన్నారు. యువత ద్విచక్ర వాహ నాలపై మితిమీరి ప్రయాణి ంచకూడదని లైసెన్సు, వాహన పత్రాలను ఉంచుకుని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. అనం తరం గ్రామంలో హెల్మెట్ వాడండి-ప్రాణం నిలుపుకోండి అంటూ ర్యాలీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ రాజు పాల్గొన్నారు.




2 కంట్రీస్ : అలంకార్, రాజ్, నీలిమ, స్వర్ణ ప్యాలెస్, రవీంద్ర సినిమాస్.
ఒక్క క్షణం : రామ్‌గోపాల్, రాఘవేంద్ర, శ్రీనివాసమహల్, కపర్ది, వెంకట స్వర్ణ ప్యాలెస్.
హలో :అన్నపూర్ణ, స్వర్ణప్యాలెస్, రాజ్‌యువరాజ్, రాజకుమారి, రవీంద్ర సినిమాస్, రామ్‌గోపాల్, శ్రీదుర్గామహల్, బాలాజీ సినీవిల్లా శ్రీరామచంద్ర,
ఎంసిఎ :అప్సర, శైలజ, రాజ్‌యువరాజ్, జయరామ్, సౌమ, స్వాతి, రవీంద్ర సినిమాస్, వినాయక్, శ్రీవిజయలక్ష్మీ(పోరంకి), వెంకటకృష్ణ, శ్రీనివాస, శ్రీవిజయలక్ష్మి (కంకిపాడు),
మాతంగి :శ్రీవెంకటేశ్వర డీలక్స్.
మంచి దొంగ :శ్రీదుర్గా కళామందిర్
సప్తగిరి ఎల్ఎల్‌బి : వెంకటేశ్వర ప్యాలెస్
ఉందా లేదా : వెంకటస్వర్ణ ప్యాలెస్, రాజకుమారి,
మళ్లీరావా : శకుంతల, శ్రీరామచంద్ర, శాంతి.
టెన్ : కళ్యాణ చక్రవర్తి
జ్యుమాంజి: నవరంగ్.
ఊర్వశి ఐనాక్స్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
మీరజ్ సినిమాస్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
ట్రెండ్‌సెట్: 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
పివిఆర్ సినిమాస్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి
క్యాపిటల్ సినిమాస్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో,
ఎల్ఈపిఎల్ ఐనాక్స్ : 2 కంట్రీస్, ఒక్క క్షణం, ఎంసిఎ, హలో, జ్యుమాంజి.



కోడి గుడ్డు ధరలు

విజయవాడ	హైదరాబాద్	ప.గోదావరి
రూ.3.72	రూ.3.72	రూ.3.72
విశాఖ	చెన్నై	నామకల్
రూ.3.72	రూ.3.85	రూ.3.75



కోడి మాంసం ధరలు

రకం	స్కిన్‌లెస్	విత్ స్కిన్
బ్రాయిలర్	186.00	164.00

వాతావరణం

విజయవాడ	బుధ	గురు	శుక్ర	శని	ఆది	సోమ	మంగళ
గరిష్ఠం	33	33	33	31	31	30	30
కనిష్ఠం	18	18	17	19	19	18	17

బులియన్ మార్కెట్




24 క్యారెట్లు	: 2,995 (గ్రాము)	: 29,950 (10గ్రా)
22 క్యారెట్లు	: 2,807 (గ్రాము)	: 28,070 (10గ్రా)
వెండి	: 41.62 (గ్రాము)	: 41,620

మీరే రిపోర్టర్ అయితే?

(సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు)

ప్రాంతం	నెంబరు
సిటీ ప్రతినిధి	9491454756
అర్బన్ ప్రతినిధి	9490099630
విజయవాడ	9490099652
విజయవాడ అర్బన్	9966108515
భవానీపురం	9912026686
గాంధీనగర్	9492334747
గన్నవరం	9492525256
కంకిపాడు	9030747978
గవర్నర్‌పేట	9032099986
మొఘల్రాజపురం	9492825220
సత్యనారాయణపురం	8886782790
ఇబ్రహీంపట్నం	7675969621

ప్రభుత్వాసుపత్రిలో నేడు ఓపీ వివరాలు



ప్రజాశక్తి - హెల్త్‌యూనివర్సిటీ

నగరంలోని పాత, కొత్త ప్రభుత్వాసుపత్రులలో ఉదయం 8.00 గంటల నుండి 11 గంటల వరకు ఓపి చీటీలను రోగులకు అందజేస్తారు.

కొత్త ప్రభుత్వ ఆసుపత్రి
జనరల్ మెడిసిన్ : డాక్టర్ వెంకటకృష్ణ, సాయిలక్ష్మీ, బాల నరసింహులు, డాక్టర్ శశిధర్
జనరల్ సర్జరీ : డాక్టర్ జె.సాంబశివరావు, డాక్టర్ డి.విజయలక్ష్మి
ఆర్థోపెడిక్ : డాక్టర్ అద్దేపల్లి శ్రీనివాసరావు, పవన్‌కుమార్
చర్మవ్యాధులు : డాక్టర్ సంపత్‌కుమార్, డాక్టర్ గంగాభవానీ, పూర్ణిమ, డాక్టర్ రాజగోపాల్
పాత ప్రభుత్వ ఆసుపత్రిలో ...
మానసిక వ్యాధులు : డాక్టర్ వి.రాధికారెడ్డి,
కంటి వ్యాధులు: డాక్టర్ రాజ్‌కుమార్, మాధవీలత, డాక్టర్ పిపి శాస్త్రి.
ఇఎన్‌టి విభాగం : డాక్టర్ సుధీర్‌బాబు, డాక్టర్ స్వరూప్,
పిల్లల విభాగం : డాక్టర్ ఎం.ఎ.రెహమాన్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ మురళీకృష్ణ
ప్రసూతి విభాగం : డాక్టర్ వి.ఇందిరాకుమారి, డాక్టర్ రేవతి, డాక్టర్ రత్న, డాక్టర్ కరుణావతి

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమాటో	10	బీన్స్	26
వంకాయ	18	కాప్సికం	40
బెండ	20	చింత	24
పచ్చిమిర్చి	19	గుమ్మడి	15
కాకర	20	బూడిదగుమ్మడి	15
బీర	26	ఉసిరి	36
క్యారెట్	42	గోంగూర	50
దొండ	16	చిలగడదుంప	20
బంగాళదుంప	12	పెండలం	20
ఉల్లి	39	బొప్పాయి	22
గోరుచిక్కుళ్లు	20	వేరుశనగ	56
దోస	18	కొత్తిమీర	5
పెద్దసొర	8	పుదీనా	3
చిక్కుళ్లు	26	మామిడి	22
చామదుంప	33	అరటి	5
అల్లం	32	క్యాలీఫ్లవర్	10
వెల్లుల్లి	46	క్యాబేజీ	14
కంద	24	మునగ	8
బీట్రూట్	22	ఆకుకూరలు	5
కీరదోస	12	నిమ్మ	12

జన్మభూమి ప్రజల పండుగని, బొట్టు పెట్టి ప్రజలందరినీ పిలవాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం విజయవాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జన్మభూమి గ్రామసభల నిర్వహణపై ఆయన సమీక్షించారు.

గెజిట్ విడుదలకు ఉత్తర్వులు

కలుపుతూ ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ నగరంలో అత్యధిక భాగం ఈ మండలంలోనే ఉంది. పోలీసు విభాగంలో సౌత్ జోన్ పరిధిలోని గవర్నర్‌పేట, సూర్యారావుపేట, కృష్ణలంక స్టేషన్ ప్రాంతాలు ఉంటాయి. డివిజన్లు 13, 15, 16, 17, 18, 19, 21, 22, 23, 24, 36, 40, 41, 42, 43, 44, 48, 50. (18 డివిజన్లలోని వారికి పూర్తి స్థాయిలో ఈ మండల కేంద్రం నుంచి రెవెన్యూ సేవలందుతాయి). జనాభా : 2 లక్షల 63 వేల 943 మంది. విస్తీర్ణం : 12.85 చదరపు కిలో మీటర్లు

3.విజయవాడ ఉత్తర మండలం

అజిత్‌సింగ్ నగర్ కేంద్రంగా ఏర్పాటు కానుంది. విజయవాడ సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల్లోని 15 డివిజన్లతో ఏర్పాటు చేయనున్నారు. ముత్యాలంపాడు, పాయకాపురం, మాచవరం, విజయవాడ విలేజ్ పోర్షన్ దీని పరిధిలోకి వస్తాయి. పోలీసు విభాగంలో నార్త్‌జోన్ పరిధిలో అజిత్ సింగ్‌నగర్, నున్నతోపాటు సూర్యారావుపేట స్టేషన్ పరిధిలో కొంత భాగం ఉంటాయి. వీఎంసి డివిజన్లు 5, 20, 45, 46, 47, 49 (పి), 51, 52 (పి), 53, 54, 55, 56, 57, 58, 59, (పి). (49,52,59 డివిజన్లను విభజించారు.) ఈ డివిజన్లలో కొంత భాగానికి చెందిన వారు పశ్చిమంలో ఏర్పాటయ్యే కార్యాలయ నుంచి సేవలు అందుకోవాల్సి ఉంటుంది. జనాభా: 2 లక్షల 06 వేల 406 మంది. విస్తీర్ణం : 13.22 చదరపు కిలో మీటర్లు.

4.విజయవాడ పశ్చిమ మండలం

భవానీపురం కేంద్రం ఏర్పాటు కానుంది. భవానీపురం, విద్యాధరపురంతోపాటు విజయవాడ టౌన్‌పోర్షన్‌లో కొంత భాగం, 16 డివిజన్లతో ఏర్పాటు చేయనున్నారు. పోలీసు విభాగానికి సంబంధించి వెస్ట్‌జోన్ పరిధిలో వన్‌టౌన్, టూ టౌన్ పోలీసు స్టేషన్లు దీని పరిధిలోకి వస్తాయి. వీఎంసి డివిజన్లు : 25, 26, 27, 28, 29, 30, 31, 32, 33, 34, 35, 37, 38, 39, 49 (పి), 52 (పి). (49, 52 డివిజన్లను విభజించారు) జనాభా : 3 లక్షల 02 వేల 076 మంది. విస్తీర్ణం : 12.12 చదరపు కిలో మీటర్లు.

జన్మభూమి ప్రారంభం

భాగస్వామ్యం అయ్యారు. విజయవాడ కార్పొరేషన్ పరిధిలో తొలి రోజు నిర్వహించిన ఆరు జన్మభూమి కార్యక్రమాలలో తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్‌రావు 9,7 వార్డుల్లో పాల్గొన్నారు. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు జలీల్‌ఖాన్ 27, 28 వార్డులలో సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు 42,44 వార్డులలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పంపిణీ చేశారు.

బర్దన్ స్ఫూర్తితో లౌకికవాద పరిరక్షణకు కృషి

విజయవాడ : దేశంలో లౌకికవాదం, రాజ్యాంగ పరిరక్షణకు ఎబి.బర్దన్ కృషి చేశారని, ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళతామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పేర్కొన్నారు. విజయవాడ దాసరిభవన్‌లో సీపీఐ నగర సమితి ఆధ్వర్యాన సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఎబి.బర్దన్ ద్వితీయ వర్ధంతి మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బర్దన్ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్‌ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా, దీర్ఘకాలంపాటు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బర్దన్ ఎనలేని సేవలను అదించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జల్లి విల్సన్, ఎఐకెఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రావుల వెంకయ్య, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న రామకృష్ణ

జన్మభూమికి ప్రజలందరినీ పిలవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ ప్రతినిధి

జన్మభూమి ప్రజల పండుగని, బొట్టు పెట్టి ప్రజలందరినీ పిలవాలని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం విజయవాడ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో జన్మభూమి గ్రామసభల నిర్వహణపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జన్మభూమి గ్రామసభలో ఆ గ్రామంలో జరిగిన అభివృద్ధిపై చర్చతోపాటు గ్రామాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొందిన వారితో గ్రామసభల్లో మాట్లాడించి ప్రభుత్వం వారికి ఏ విధంగా ఉపయోగపడిందనే విషయాన్ని తెలియజేయాలని సూచించారు. జన్మభూమి ముగింపు సందర్భంగా 11వ తేదీన గ్రౌండింగ్ మేళా నిర్వహించి అన్ని ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఉపకరణాలు లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. జన్మభూమి గ్రామసభలో దుల్హన్ పథకం, విద్యోన్నతి పథకం, జగజీవన్ జ్యోతి, ఆరోగ్యరక్ష, తల్లీబిడ్డ పథకం, ఎన్‌టీఆర్ బేబీ కిట్స్ తదితర కార్యక్రమాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఆదర్శ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ఎన్‌టీఆర్ జలసిరి, పంటకుంటలు, సిసి రోడ్ల పురోగతిపై ఎటిఆర్ ద్వారా గ్రామసభల్లో వివరించాలన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగంపై వివరించాలని కోరారు. ప్రతి గ్రామానికి సంబంధించి అభివృద్ధి నివేదికలతోపాటు ప్రజల సంతృప్తి శాతాన్ని వివరించే నివేదికలను కూడా సిద్ధం చేయాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జలవనరులశాఖ సిఇ కె.శ్రీనివాస్

ప్రజాశక్తి - విజయవాడ సిటీ ప్రతినిధి

జలవనరులశాఖ (ఇరిగేషన్) లాక్ సూపరింటెండెంట్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం అమరావతి క్యాలెండర్‌ను చీఫ్ ఇం.ఇనీర్ కృష్ణాడెల్టా సిస్టమ్ కె.శ్రీనివాస్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సభలో రాష్ట్ర సంఘం చైర్మన్ వివిఎల్‌వి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నసమస్యలను లాక్ సూపరింటెండెంట్ అసోసియేషన్ పోరాటాల ద్వారా పరిష్కారమయ్యాయన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎన్‌జిఓ జిల్లా సంఘ ఆర్గనైజేషన్ సెక్రటరీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలు అభివృద్ధికి సహకరించాలి

గుడివాడ : రాష్ట్ర ప్రజల కలలసౌధం పోలవరం పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, దానిని నిలుపుదల చేసేందుకు తల్లి, పిల్ల కాంగ్రెస్‌లు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయని ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వైసిపి, కాంగ్రెస్ పార్టీలు కేంద్రానికి తప్పుడు సమాచారాలతో లేఖలు రాస్తూ గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఏ ప్రతిపక్షమైన కోరుకుంటుందని, కానీ నేటి ప్రతిపక్ష పార్టీలు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు బుద్ధి తెచ్చుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలు జన్మభూమి సభలను విజయవంతం చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), నాయకులు పాలడుగు ధర్మపాల్(బుజ్జి), మహ్మద్ ఖాశిం(అబూ), జోగా బాలకృష్ణ, కొయిలాపు రాము, పైడిముక్కల వంశీ, కర్రా గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

హైడ్రామా

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వలేదని తెలిసింది. వీడియో లేదని సమాధానం ఇచ్చినట్లు సమాచారం. అర్ధరాత్రి పూజలపై ఆలయ ఈవో సూర్యకుమారి మంగళవారం వివరణ ఇచ్చారు. మరోవైపు పూజల వ్యవహారంపై పోలీసులు రహస్యంగా విచారణ చేపట్టారు. ఈనెల 26వ తేదీ అర్ధరాత్రి దుర్గమ్మ ఆలయం ప్రతి రోజులానే రాత్రి 10 గంటలకు మూసివేశారు. అనంతరం 20 నిమిషాల వ్యవధిలో దుర్గమ్మ అంతరాలయం తలుపులు తెరిచారు. అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట వరకు అంతరాలయంలో పూజలు జరిగినట్టు వార్తలు వచ్చాయి. దీనిపై ఇఒ సూర్యకుమారి మాట్లాడుతూ అందరూ భావిస్తున్నట్టు ఆలయంలో ఎటువంటి తాంత్రిక పూజలు జరగలేదన్నారు. అర్చకుడు బదిరీనాథ్ తనకు సహాయకుడిగా మరో వ్యక్తిని తీసుకువచ్చారని, అయితే ఆ సమయంలో ఎందుకు వచ్చారో తేలాల్సి ఉందని అన్నారు. ఈ ఘటనపై ఇప్పటికే బదిరీనాథ్‌కు ఛార్జ్ మెమో జారీ చేశామని, సంబంధిత వీడియోను పాలకవర్గానికి అందచేశామని తెలిపారు.

మాట మార్చిన ఆలయ అర్చకుడు బదిరీనాథ్, ఆలయ ఇఒ సూర్యకుమారి

ఈ ఘటనలో ఆలయ ఇఒ సూర్యకుమారి, అర్చకుడు బదరీనాథ్ మాట మార్చారు. ఘటన జరిగినప్పుడు ఒక విధంగా, మంగళవారం మరో విధంగా వివరణ ఇచ్చారు. మూడు రోజుల క్రితం జరిగిన ఆలయ పాలకవర్గ సమావేశంలో, మీడియా సమావేశంలో అర్ధరాత్రి సమయంలో ఎటువంటి పూజలూ జరలేదని ఇఒ, అర్చకుడు చెప్పారు. అయితే సీసీ పుటేజ్ ఫోటోతో సహా మొత్తం వెల్లడికావడంతో మంగళవారం మరోవిధంగా చెప్పుకొచ్చారు. తొలుత ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరో తెలియదని చెప్పిన వారు మంగళవారం మాత్రం అర్చకునికి సహాయంగా వచ్చినట్లు చెబుతున్నారు.

అర్ధరాత్రి పూజలపై ప్రభుత్వం సీరియస్

అర్ధరాత్రి పూజలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆలయ ఇఒపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పూజలు చేసినట్లు చెబుతున్న ఫోటోలోని వ్యక్తి విశ్వనాథపల్లి గ్రామానికి చెందిన ఆలయ అర్చకుడు రాజాగా గుర్తించామని ఆయన తెలిపారు. ఈ ఘటనపై వివరాలు తెలపాలని మంత్రితోపాటు ప్రభుత్వ ఉన్నతాధికారుల నుండి ఇఒ సూర్యకుమారికి ఆదేశాలు అందినట్లు తెలిసింది.

అధికారులే వెళ్లి సమస్యను పరిష్కరించాలి : వంశీ

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

ప్రజల సమయం,డబ్బు వృథా కాకుండా అధికారులే వారి వద్దకు వెళ్లి తక్షణ పరిష్కారం చేసే విధంగా ప్రజల వద్దకే పాలనకు సిఎం జన్మభూమి–మాఊరు కార్యక్రమం చేపట్టినట్లు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం మల్లవల్లిలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. బాపులపాడు పిహెచ్‌సి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిభిరం,పౌష్టికాహారం గురించి తెలియజేస్తూ ఐసిడిఎస్ ఆద్వర్యంలో చిరుధాన్యాల ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎంపిపి తుమ్మల కోమలి, మండల ప్రత్యేక అధికారి పి.సత్యనారాయణ, ఎంపిడిఒ ఆర్.కేశవరెడ్డి, సర్పంచ్ చాకిరి కొండలరావు, ఎంపిటిసి వేముల శ్రీనివాసరావు, జలవనరులశాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ల గోపాలకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్,గ్రామపార్టీ అధ్యక్షులు వై.వెంకయ్యరావు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం రేమల్లెలో జన్మభూమి గ్రామసభ జరిగింది.గ్రామసభల్లో చంద్రన్న సంక్రాంతి కానులకు అందజేశారు.బాపులపాడు మండలం మడిచర్ల,కొత్తపల్లిలో తహశీల్దారు కె.గోపాలకృష్ణ ఆద్వర్యంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి.ఈ సభల్లో గ్రామస్తులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీ

డ్రైయినేజి వ్యవస్థ,వాటర్ ట్యాంకు బాగుచేయాలి :

గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకును బాగుచేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని,డ్రైయినేజి వ్యవస్థ అభివృద్ధి చేసి మురుగునీటిని ఊరికి దూరంగా పంపాలని,రోడ్లు అభివృద్ధి చేయాలని తదితర సమస్యలు ఎమ్మెల్యే వంశీ దృష్టికి మల్లవల్లి గ్రామస్తులు తీసుకోచ్చారు. విద్యుత్ లైన్‌మెన్ లేక కరెంటుతో తాము నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి స్పందించి ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ శిథిలమైన వాటర్ ట్యాంకు డ్రైయినేజి పైపులైను మరమత్తులకు నా సొంత నిధులు రూ.25వేలు ఇస్తానని, వాటితో అది బాగుచేయాలని అధికారులకు సూచించారు.డ్రైయినేజి వ్యవస్థపై గ్రామసర్పంచ్‌ను ఎమ్మెల్యే వివరణ కోరగా రోడ్లు నిర్మాణ సమయంలో కొంత భూమి ఇస్తే డ్రైయినేజి వ్యవస్థ అభివృద్ధి చేయ్యోచ్చని ప్రజల సహకారం కొరవడిందన్నారు.ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ గ్రామాల భివృద్ధికి ప్రజల సహకారం ఉండాలన్నారు.లైన్‌మెన్‌ను ఈనెలాఖరులోగా నియమించనున్నట్లు ఆశాఖ డిఈ తెలిపినట్లు పేర్కొన్నారు.

సోలార్ మోటార్‌కు డబ్బుకట్టి 5నెలలు

సోలార్ మోటార్‌కు డబ్బులు కట్టి 5నెలలు గడుస్తున్నా ఇంతవరకు మోటారు బిగించలేదని మల్లవల్లి గ్రామస్తుడు సాకె సాంబశివరావు జన్మభూమి గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు.రూ.57,500లు చెల్లించి నెలలు గడుస్తుందని,సోలార్ మోటారు విషయమై అధికారుల స్పందన సరిగాలేదని ఎమ్మెల్యే వంశీకి తెలిపారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సోలార్ మోటారు వీలైనంత తొందరగా బిగించేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

నేడు సావిత్రీబాయి పూలే సంస్మరణ సభ

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం వికెఆర్ కళాశాల ఆవరణలో బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆద్వర్యంలో సావిత్రీబాయ్ పూలే జయంతి సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లంపల్లి జయమ్మ మంగళవారం తెలిపారు. అభ్యుదయ విలువల కోసం ఆమె ఎంతో శ్రమించారని చెప్పారు. కుల దురంహకారాన్ని, అణచివేతను వ్యతిరేస్తూ ఆ వ్యవస్థను ప్రతిఘటించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల ప్రజలను, స్త్రీలను అక్కున చేర్చుకున్నారని తెలిపారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలు జరిపించేందుకు 150 ఏళ్ల క్రిందటే పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని వివరించారు. అభాగ్య వితంతు స్త్రీలకు ధైర్యం చెప్పి వారికి, వారి బిడ్డలకు ఆత్మవిశ్వాసం కల్పించిన ధీశాలి సావిత్రీబాయ్ పూలే అన్నారు. ఆమె జయంతిని పురస్కరించుకుని సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసభలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపారాణి, జిల్లా కార్యదర్శి పి న్నమనేని విజయ, సామాజిక విశ్లేషకులు డాక్టర్ కొడాలి రాజేశ్వరి, సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు పాల్గొంటారని వివరించారు.

అమరవీరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

సిపిఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు

ప్రజాశక్తి - గన్నవరం

పేదల బాగు కోసం తమ ప్రాణాలు తృణ ప్రాయంగా అర్పించిన అమరవీరులు జాస్తి బసవరావు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపియంజిల్లా కార్యదర్శి(తూర్పుకృష్ణా) ఆర్.రఘు అన్నారు.మంగళవారం గన్నవరం మండలం కేసరపల్లిలో అమరవీరులు జాస్తిబసవరావు వర్ధంతి సభ నిర్వహించారు. దీనికి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు సుదాబత్తుల బుజ్జి అధ్యక్షత వహించారు. రఘు మాట్లా డుతూ పోరాటాల చరిత్ర కమ్యునిస్టుల సొంతమని గుర్తు చేశారు. అరవై ఏళ్ల క్రితం గన్నవరం తాలుకాలో భూ పోరాటాలు పెద్ద ఎత్తున సాగాయని, అప్పట్లో పోలీసుల తుపాకీ గుళ్లకు జాస్తి బసవరావు బలైపోయారని చెప్పారు. అప్పటికీ , ఇప్పటికీ రాజకీయ పరిస్థితులు మారినా అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ పేదల పక్షాన పోరాటాలు చేస్తున్నామన్నారు. కేసరపల్లిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడమే బసవరావుకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నరసింహారావు మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు , భూములు కోల్పోయే వారి పక్షాన పోరాటాలు చేశామన్నారు. ఏలూరు కాలువ మళ్లింపు వద్దని నెలల తరబడి సాగిన పో రాటంలో కీలక పాత్ర పోషించామన్నారు. పోరాటం చేయడం వల్లే కాలువ మళ్లింపు ఆగిపోయిందని, విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు పోయే వారికి ప్రత్యామ్నాయ ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. రైతులకు న్యాయమైన పరిహారం వచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎర్ర జెండాలు పట్టుకుని బసవ రావుని గుండెల్లో పెట్టుకుని పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం రేషన్ డిపోల వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. ఏఎంసి ఛైర్మన్ పొట్లూరి బసవరావు మాట్లాడుతూ ఒకపుడు కేసరపల్లి కమ్యునిస్టులకు కంచుకోటగా ఉండేదన్నారు. ఇక్కడ నుంచే భూపోరాటాలు, కిలో రూపాయికి బియ్యం విక్రయ పోరాటాలు సాగినట్లు గుర్తు చేశారు. దాంట్లో తన మేనమామ జాస్తి బసవరావు కీలక పాత్ర పోషించారన్నారు. 69ఏళ్లుఅయినా బసవరావుని మర్చిపోకుండా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బుజ్జిని అభినందించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బసవరావు స్తూపంపై రఘు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, పిల్లి మహేష్, డిఎస్.ప్రసాద్, మల్లంపల్లి జయమ్మ, సుదాబత్తులు కమల, ఇతర పెద్దలు పాల్గొన్నారు. అనంతరం అల్పాహారం పంపిణీ చేశారు.



గన్నవరం మండలం కేసరపల్లిలో జాస్తి బసవారావు వర్థంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు, వేదికపై పొట్లూరి బసవారావు

వెల్దిపాడు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉంగుటూరు

క్రీడల్లో ఉంగుటూరు మండలం వెల్దిపాడు జెడ్పీ హైస్కూలు విద్యార్థులు తమ ప్రతిభ చాటి డివిజన్‌లో మొదటి బహుమతి గెలుపొందినట్లు పాఠశాల హెచ్‌ఎం ఎస్ రామాంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 27,28 తేదీల్లో మైలవరంలోని ఎస్‌ఎస్‌కె హైస్కూలులో నూజివీడు డివిజన్ బాలికల విభాగంలో జరిగిన 81వ గ్రిగ్ పోటీలు సీనియర్ విభాగంలో డివిజన్‌స్థాయిలో వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందినట్లు పేర్కొన్నారు. వ్యాయామోపాధ్యాయురాలు డి.రాజేశ్వరీలను మంగళవారం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.ఈకార్య పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టి.మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ బృందంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు

సమగ్ర సమాచారంతో గ్రామసభలకు రండి : అనురాధ



మహిళలకు శ్రీమంతాలు చేస్తున్న అనురాధ

ప్రజాశక్తి-ఉంగుటూరు

జన్మభూమి–మాఊరు గ్రామసభలకు అధికారులు సమగ్ర సమాచారంతో రావాలని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మండలంలోని ఇందుపల్లి, నాగవరప్పాడు,ఆముదాలపల్లి, వేమండలలో మంగళవారం గ్రామసభలు జరిగాయి. ఇందుపల్లి గ్రామసభలో ప్రజలడిగిన ప్రశ్నలకు అధికారులు సరిగా సమాధానం ఇవ్వకపోవడంతో ఆమె పైవిధంగా స్పందించారు. ప్రజలడిగిన ప్రశ్నలకు వెంటనే జవాబివ్వడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ద్ధంగా ఉండాలని అధికారులపై విస్మయం వ్యక్తం చేశారు. స్వచ్ఛత అవార్డు అందుకున్న గ్రామంలో ఇంకా కొంతమందికి ఎందుకు మరుగుదొడ్లు లేవని అధికారులను ప్రశ్నించారు. జడ్‌పిహైస్కూల్లో పాత కలపను ఎవరికీ తెలియకుండా అమ్ముకోవడాన్ని గ్రామస్తులు జడ్‌పిఛైర్‌పర్సన్ దృష్టికి తెచ్చారు. మూడేళు ్లగా ఒకరి పింఛను మరోఖాతా నంబర్లో జమ అవుతున్నా అధికారులు దాన్ని సరిచేయలేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం 15 మంది గర్భిణీలకు జడ్‌పిఛైర్‌పర్సన్ అనురాధ చేతులు మీదుగా సామూహిక శ్రీమంతం చేసి చీరలు,తాంబూలాలు అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గుదె ఇందిర,ఎంపిడివో పిఎస్‌ఆర్ ప్రసాద్,గ్రామసర్పంచ్ పి.కోటేశ్వరమ్మ,ఎంపిటిసి పి.రాంబాబు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.నాగవరప్పాడులో జరిగిన గ్రామసభలో జడ్‌పిఛైర్‌పర్సన్ పాల్గొని ప్రజాసమస్యలు తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపి గుదె ఇందిర,సర్పంచ్ కె.లక్ష్మీ,ఎంపిటిసి టివిలక్ష్మణస్వామి,ఎంపిడివో పలుశాఖా అధికారులు పాల్గొన్నారు.ఇళ్లస్థలాలు ఇవ్వాలని,ఉపాధి హామీ పథకం పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,రుణమాఫీ డబ్బులు విడుదల చేయాలని,రెండో పంటకు ఏలూరు కాలువ నుంచి నీరు వదలాలని,త్రాగునీరు విడుదల చేయాలని గ్రామస్తులు సమస్యలు జడ్‌పిఛైర్‌పర్సన్ అనురాధను దృష్టికి తీసుకొచ్చారు.ఆముదాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకటబాలవర్ధనరావు జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు.చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు.రైతులు తమ పొలాల్లో చెత్తను తగలబెట్టవద్దని సందేశం ఇస్తూ వ్యవసాయశాఖ రూపొందించిన గోడ పత్రికలను దాసరి చేతులు మీదుగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో తహశీల్దారు ఎం.శ్రీనివాసు,ఈవోపిఆర్‌డి ముత్తవరపు నరసింహారావు,సర్పంచ్ సిహెచ్ విజయలక్ష్మీ,ఎంపిటిసి దాసరి రామ్మోహనరావు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం వేమండలో గ్రామసభ జరిగింది.ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎస్.సాంబశివరావు,ఎంపిటిసి కె.రజని తదితరులు పాల్గొన్నారు.వివిధ సమస్యలపై ఇందుపల్లిలో 86,నాగవరప్పాడులో 60,ఆముదాలపల్లిలో 13,వేమండలో 42 ధరఖాస్తులు ప్రజల నుంచి అందినట్లు అధికారులు తెలిపారు.

37వ రోజుకు డెల్టా కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

డెల్టా యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు 37వ రోజులకు చేరాయి. మంగళవారం సిపిఎం బాపులపాడు మండల నాయకులు అబ్దుల్ భారీ, సిపిఐ గన్నవరం నియోజకవర్గ నాయకులు కొండా వీరాస్వామి ఈ దీక్షా శిభిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దీక్షలో ఫ్యాక్టరీ కార్మికులు పి.సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, వై.నాగరాజు, బి.నాగేశ్వరావు,కె.డేవిడ్‌రాజు,కె.సత్యనారాయణ, ఎస్.విల్సన్‌రాజు, సిహెచ్.కోటేశ్వరావు, సిహెచ్.భాగ్యరాజు,కె.సంపత్‌కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావంగా దీక్షల్లో కూర్చున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com
విజయవాడ
బుధవారం 3
జనవరి 2018

చిన్నారుల పుస్తకాలు ఎన్నెన్నో...

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో ఏర్పాటు చేసిన 29వ పుస్తక మహోత్సవ్‌లో మంగళవారం యువత, విద్యార్థులు ఎక్కువ మంది కనిపించారు. పుస్తకాభిమానులు, పుస్తక ప్రియులను అమితంగా పుస్తక మహోత్సవ్ ఆకట్టుకుంటుంది. ప్రదానంగా పిల్లల పుస్తకాల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. నగరానికి చెందిన అలరు ప్రచురణలు సంస్థ ప్రత్యేకంగా ప్రదర్శనలో స్టాల్స్‌ను ఏర్పాటుచేసి చిన్నారులకు సంబంధించిన ఎన్నో పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటిని ఎక్కువ మంది కొనుగోలు చేస్తున్నారు ధర కూడా ఈపుస్తకాలు తక్కువగా ఉండంతో పాటు, పిల్లలకు ఉపయోగపడేలా ఉన్నాయి. వై.మాలతీకృష్ణ రచించిన ఆటలు... కథలు... డ్రామాలు... పాటలు... పిల్లలకు ఎందుకు..? అనే పుస్తకం ఎంతగానో ఆకట్టుకుంటుంది. చిన్న పిల్లలకు సబ్జెక్టు పుస్తకాలు కాకుండా వారికి ఆటలు ఆడిటంచడం, పాటలు పాడించడం, వంటి అంశాలనుఏవిధంగా నేర్పించాలో పుస్తకాలలో చక్కగా ఉన్నాయి. పిల్లలకు పరిపూర్ణ విద్య అందించడం ఎలా..? అనే పుస్తకం, మంచి విద్య అందించడానికి ఓ స్కూలు ప్రయత్నం అనేపుస్తకాలు స్టాల్స్‌లో ఏర్పాటుచేశారు. వీటి పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

మంచి పుస్తకం స్టాల్

సికింద్రాబాద్‌కు చెందిన మంచి పుస్తకం స్టాల్‌లో పిల్లల కథల పుస్తకాలు,కామిక్ పుస్తకాలు, చిన్నారులుకు సంబంధించిన చిత్రలేఖనం పుస్తకాలు ఎన్నో ఉన్నాయి. సైన్సుతో పాటు విజ్ఞానం అందించే పుస్తకాలు కూడా ఎన్నో ఉన్నాయి.

పెద్దబాల శిక్ష

పెద్దబాల శిక్ష ఈపుస్తకం తెలియని వారు ఉండరు. తెలుగు అక్షరమాల గురించి తెలుసుకోవాలంటే కచ్చితంగా ఈపుస్తకం కొనుగోలు చేయాల్సిందే. గాజుల సత్యనారాయణ రచించిన పెద్దబాల శిక్ష 168వ ముద్రణ పుస్తక మహోత్సవ్‌లోని 168వ స్టాల్‌లో పెద్దబాల శిక్ష పేరుతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాజుల సత్యనారాయణ మాట్లాడుతూ 168వ ముద్రణ ఇటీవల వచ్చిందని దీనిని పుస్తక మహోత్సవ్‌లోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దబాల శిక్ష తొలి ముద్రణ 2004లో విజయవాడ పుస్తక మహోత్సవ్‌లోనే ప్రారంభమైందన్నారు. అప్పట్లో రెండు వేలు పుస్తకాలు కేవలం పదిరోజుల్లో అమ్ముడయ్యాయని తెలిపారు. ఆతరువాత పెద్దబాల శిక్ష ముద్రణ పెరుగుతూ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు సుమారు 10 లక్షల 84వేలు పుస్తకాలు ప్రచురితమయ్యాయని తెలిపారు. ఎప్పటికపుడు మార్పులు చేస్తూ నూతనంగా తీసుకువస్తున్నట్లు తెలిపారు. రెండు భాగాల్లో పెద్దబాల శిక్ష పుస్తకం వస్తుందన్నారు. ప్రథమ ముద్రణ ప్రపంచ విజ్ఞా సర్వసం అందిస్తుందన్నారు. ద్వితీయ ముద్రణ తెలుగుభాష విజ్ఞాన సర్వసం గురించి తెలియచేస్తుందన్నారు. అక్షర మాల నుండి అష్టాదశ పుస్తకాలు ఉంటాయన్నారు. రెండు పుస్తకాలు ఉంటే విజ్ఞాన సర్వస్యం ఉన్నట్లేనన్నారు. తెలుగునాట 80 శాతం మంది వద్ద పెద్ద బాల శిక్ష ఉంటుందన్నారు. పుస్తక ప్రదర్శనలో 10 శాతం రాయితీతో పుస్తకం అందిస్తున్నామన్నారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం ' మనోరమ ఇయర్‌బుక్ -2018'

మరికొద్ది రోజుల్లో వార్షిక విద్యా సంవత్సరం ముగియడంతో ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షలవైపు ఆసక్తి చూపుతారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ప్రతి విద్యార్థి తప్పకుండా మనోరమ ఇయర్ బుక్ తెచ్చుకుంటారు. అటువంటి వారికోసం 2018 సంవత్సరానికి సంబంధించి లేటెస్ట్‌గా శ్రీ మనోరమ ఇయర్ బుక్ – 2018ను మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు గాజుల సత్యనారాయణ తెలిపారు. ముఖ్యంగా కరంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి, ప్రపంచ విజ్ఞానం, దేశ, రాష్ట్ర, జిల్లా అంశాలతో కూడిన అన్ని జనరల్ టాపిక్స్ ఇందులో ఉంటాయన్నారు. ముఖ్యంగా టెట్, డియస్సీ పరీక్షలకు కరెంట్ అఫైర్స్ బిట్‌బ్యాంక్‌గా ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ పుస్తకం వెల రు. 162లు ఉండగా, ప్రదర్శన సందర్భంగా రు. 100లకే అందిస్తున్నామని తెలిపారు.


ఇయర్ బుక్


చిన్న పిల్లల కథల పుస్తకాలు


మాట్లాడుతున్న కొత్తపల్లి రవిబాబు

సివి సాహిత్యంలో సమాజ మార్పు రచనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సమాజ మార్పునకు ఎటువంటి పుస్తకాలు అవసరమో అటువంటి పుస్తకాలను తన సాహిత్యం ద్వారా అందించిన గొప్ప వ్యక్తి సి.వి అని సాహితీ విమర్శకులు కొత్తపల్లి రవిబాబు అన్నారు. స్వరాజ్యమైదాన్‌లో జరుగుతున్న 28వ విజయవాడ పుస్తక మహోత్సవ్‌లో మంగళవారం సాయంత్రం సి.వి. సాహిత్య సమీక్ష పై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సి.వి మార్క్సిజం, లెనినిజంను నమ్మాడన్నారు. తన రచనలు సామాన్య ప్రజానికానికి అందించడంలో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. చదువుకునే రోజుల్లోనే ఆర్థిక విషయాలపై సి.వి అనేక వ్యాసాలు రాశారన్నారు. మార్క్సిజం దృక్పథం కారణంగానే సమాజానికి ఉపయోగపడే రచనలు ఎన్నో చేశారన్నారు. ప్రధానంగా హేతువాదం, నాస్తిక వాదంపై పుస్తకాలు రాశార న్నారు. దళిత, బిసి సంఘాలకు ఉపయోగపడే పుస్తకాలు కూ డా ఆయన రాశారని తెలిపారు. అందుకే ఎవరికి వారు తమవారే సివి అని అనేవారన్నారు. సి.వి సమాజంలో అన్ని వర్గాల వారి గురించి రాశారంటే కారణం మార్క్సిస్టు దృక్పథం ఉండబట్టేనన్నారు. సాంస్కృతిక విప్లవం ఎలా సాధ్యపడుతుంతో ఆయన తన రచనల ద్వారా చూపిం చారన్నారు. నేటి సమాజానికి సాంస్కృతిక విప్లవం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎస్.అంజయ్య సి.వి సాహిత్యం గురించి ఆ య ౕ ం న రచనలు గురించి కూలంకుషంగా తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఉషారాణి మాట్లాడుతూ విజయవాడ పుస్తక మహోత్సవ్‌లోని సాహిత్య కార్యక్రమాలకు సి.వి పేరుపెట్టడం సముచిత నిర్ణయమని తెలిపారు. సి.వి దాదాపు 40 సంవత్సరాలు సాహిత్యాన్ని అందించా రన్నారు. ఆయన రచనలు నేటి యువతకు ఎంతో అవసరమని తెలిపారు. సి.వి రచించిన 30 పుస్తకాలలో 24 పుస్తకాలు ప్రజాశక్తి బుక్‌హౌస్ ముద్రణ చేసిందని తెలిపారు. నేటి సమాజానికి సివి రచనలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక మహో త్సవ్ సమన్వయ కర్త బి.బాజ్జి, సి.వి కుటుంబ సభ్యులు పాల్గొ నగా, అంతకు ముందు వేది కపైకి అతి థులను పుస్తక మహో త్సవ్ కార్యదర్శి వి.లక్ష్మ య్య ఆహ్వా నించారు.



పుస్తక ప్రదర్శనలో స్టాల్స్


ప్రదర్శనలో ఉంచిన పలు ఆట వస్తువులు


ప్రదర్శనలో ఉంచిన ప్రముఖుల జీవిత చరిత్రల పుస్తకాలు

నేడు పిల్లల పెంపకం ఒక కళ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ప్రసిద్ధ సెలబ్రిటీ రైటర్ యుండమూరి వీరేంద్రనాథ్, ప్రముఖ చైల్డ్ సైకియాట్రిస్టు డాక్టర్ విశాల్ ఇండ్ల కలిపి సంయుక్తంగా రచించిన 'టీన్స్ పిల్లల పెంపకం – ఒక కళ' అనే పుస్తకాన్ని ఈ నెల 3వ తేదీన పుస్తక మహోత్సవంలో ఆవిష్కరించనున్నారు. నవ సాహితీ బుక్ హౌస్ ప్రచురణలో ఈ పుస్తకం రూపుదిద్దుకుంది. జనవరి 3వ తేదీ సాయంత్రం 7 గంటలకు స్వరాజ్యమైదాన్‌లోని పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలో రాష్ట్ర క్రీడలు, యువజన శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించనున్నారు. ప్రత్యేక అతిథిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ బి.ఉదయలక్ష్మి, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొననున్నారు. పుస్తకం ఆవిష్కరణ అనంతరం పేరెంటింగ్ స్కిల్స్‌పై టాక్‌షో, తల్లిదండ్రులతో ముకాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

థింకింగ్ హార్టు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విద్యార్థుల కెరీర్‌కు ఉపయోగపడే విధంగా ప్రముఖ విద్యావేత్త వి.శ్రీనివాస్ రచించిన 'థింకింగ్ హార్టు' పుస్తకావిష్కరణ విజయవాడ పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సి.వి.సాహిత్య వేదికపై మంగళవారం సాయంత్రం జరిగింది. పుస్తకాన్ని తాడికొండ శాసన సభ్యులు టి.శ్రవణ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత లక్ష్యంతో ఎలా ముందుకు వెళ్లాలో చక్కగా ఈ పుస్తకం ద్వారా శ్రీనివాస్ వివరించారన్నారు. విద్యార్థులు, యువత, ఉన్నత ఆశయం కోసం కృషి చేసేప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్‌ట్యాక్స్ కమిషనర్ వి.మధువాణి, ఆంధ్రా లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ఎంప్లా య్‌మెంట్ విభాగం డైరెక్టర్ వి.హిమబిందు, బిసి వెల్ఫేర్ డిపార్టు మెంట్ విభా గం జాయిం ట్ డైరె క్టర్ పి.మాదవీలత పలు వురు ప్రముఖులు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

భారతదేశంలో అన్ని శాస్త్రాలు విరాజిల్లాయని పండితులు చెపుతుంటారు. ఈ దేశంలో ఆడపిల్లలను గౌరవిస్తారని విదేశీయులు భావిస్తారు. అయితే మనదేశంలో ఆడపిల్లలుగా పుట్టటం అంటే బానిసగా జీవించటమే. మానవ హక్కులు కూడా పరిమితంగా ఉండే ఈ సాంస్కృతిక జీవనంలో ఇక మహిళల హక్కులు సంప్రదాయ సంకెళ్లలో బంధించి ఉంచే పరిస్థితి.

స్వాతంత్రం రాకముందు భారతదేశంలో మహిళలకు హక్కుల ఉండేవి కావు. బాల్యవివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలు అనేకం ఉండేవి. అలాంటి కట్టుబాట్లను చేధించి ఉన్నత ఆశయం కోసం శ్రమించిన ధీశాలి సావిత్రిబాయి పూలే. నేడు ఆమె జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ తరుణంలో కొన్ని విశేషాలు తెలుసుకుందాం...



ఆడపిల్లలకు ఆదిగురువు సావిత్రిబాయి పూలే

సావిత్రిబాయి జననం

1831 జనవరి 3వ తేదిన మహారాష్ట్రలోని నైగావ్ అనే గ్రామంలో రైతు కుంటుంబంలో జన్మించింది. 9వ ఏట జ్యోతిబారావు పూలేతో వివాహం అయింది. భర్త ఆశయాల సాధనలో ఆమె భాగస్వామిగా మారింది.

ఉద్యమాలే ఊపిరి

అక్షర జ్ఞానం లేని సావిత్రిబాయికి భర్త జ్యోతిరావు పూలే విద్య నేర్పించారు. తాను నేర్చుకున్న విద్యను ఇతరులకు చెప్పాలని తద్వారానే సమాజం మార్పు తీసుకురాగలమని ఆ దంపతులు భావించారు. ఆలోచనను ఆచరణలోకి తీసుకువచ్చారు. ఆనాటి అనాగరిక సమాజంలో ఉన్న సామాజిక రుగ్మతలను పారద్రోలటానికి ఉద్యమాలే ఊపిరిగా వారు జీవించారు. విద్యద్వారానే స్త్రీలకు విముక్తి సాధ్యమవుతుందని భావించింది సావిత్రి. దాంతో భర్తతో కలిసి 1848 జనవరి 1వ తేదీన పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, అంటరానితనం, మహిళల హక్కుల కోసం పోరాటం చేయటం సామాజిక బాధ్యతగా భావించి ప్రాణాల్ని సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారు. 1852లో మహిళా సేవా మండల్ అను మహిళా సంఘాన్ని స్థాపించి లింగవివక్షకు వ్యతిరేకంగా, మహిళా సాధికారికత కోసం ఆ సంస్థ ద్వారా కృషి చేశారు. భర్త మహాత్మజ్యోతిరావు పూలేతో కలిసి 'సత్యశోధక్ సమాజ్'ను స్థాపించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, సతీసహగమనంకు వ్యతిరేకంగా పోరాటం చేశారు. బాల్యంలోనే వైధవ్యం అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. వితంతువులకు శిరోముండనం చేయటాన్ని తీవ్రంగా ఖండించారు. క్షురకుల్లో చైతన్యం తీసుకువచ్చి వారితో మహిళలకు శిరోముండనం చేయబోమని 1860లో సమ్మె చేయించారు. గర్భవతులైన వారికి పురుళ్లుపోసి వారి కళ్లల్లో వెలుగులు నింపేవారు. అలా పురుడుపోసుకుని తన వద్దే వదిలేసిన ఒక బిడ్డను అక్కున చేరుకున్నారు. యశ్వంత్‌గా నామకరణం చేసి వారి ఆశయాలకు అనుగుణంగా పెంచిపెద్ద చేశారు.


నేడు సావిత్రిబాయి పూలే జయంతి

ఆడపిల్లలకు చదువెందుకు? రాజ్యాలేలాలా?

ఆ రోజుల్లో ఆడపిల్లలు చదువుకోవటం అంటే కుటుంబ గౌరవాన్ని మంటగల్పటమే అనే భావన ఉండేది. సావిత్రిబాయిని వాళ్ల తల్లిదండ్రులు చదివించలేదు. వివాహం అయిన తరువాత ఆమె భర్త జ్యోతిరావుపూలే ఇంటి వద్దనే విద్య నేర్పించారు. ఆడపిల్లకు చదువెందుకు ఊళ్లేలాలా? అనే అడ్డం చెప్పేవారు. అలాంటి చదువు నేర్చుకుని ఇంకా ఊళ్లో ఆడపిల్లల్ని చదివిస్తానంటుంది. దీన్ని ఇలా వదిలేయకూడదు. అనే సంఘ విద్రోహశక్తులు బేధిరింపులకు దిగేవారు. ఆత్మవిశ్వాసం, భేదిరింపులను ఎదుర్కోనే ధైర్యం ఉండటంతో ముందు సాగటం తప్ప వెనకడుగు వేయలేదు. ఆడపిల్లలకు చదువు చెప్పటానికి వెళ్లే సందర్భంల్లో రాళ్లే వేసేవారు కొందరు, పేడనీళ్లు చల్లివారు మరికొందరు కోడిగుడ్లు, టమోటాలు విసిరేశారు ఇంకొకరు. ఇలా దారి అంతా ఎదురైయ్యే అవమానాలను మూటగట్టి పాతేసింది. వారిలో మార్పు తీసుకురాగలననే నమ్మకంతో పని చేసిందేగాని వారిని ఎదిరించి కయ్యం పెంచుకోలేదు.

సమాజం మారిందా?

ఆడపిల్లనమ్మా నేను ఆడపిల్లనని.. బాధపడకమ్మా నీవు దిగులు చెందకమ్మా... అంటూ చిన్నవయసులో వర్ధమాన గాయని మధుప్రియ పాడిన పాట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం కలిగించింది. ఇప్పటికీ ఆడపిల్లలపై చూపిస్తున్న వివక్ష ఆ పాటలో వినిపిస్తుంది. పూర్వం ఆడపిల్లలను బయటకు పంపించటానికి సందేహించే వాళ్లు. ఆ రోజుల్లో బయటకు వచ్చిన మహిళలకు ఎలాంటి అవమానాలు జరిగేవికావు. మహిళా ఉద్యమాలు తరువాత మనుషుల ఆలోచనల్లో మార్పు వచ్చి ఆడపిల్లలను చదివిస్తున్నారు. మహిళలు ఉద్యోగాలు కూడా చేస్తున్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆడపిల్లలను బయటకు పంపిచాలంటే భయపడుతున్నారు. అరాచకాలు పెరిగాయి. చదువు సంస్కారం నేర్పిస్తుంది. మరి ఇప్పుడున్న సమాజంలో మంచితనం ఉందా? లేదనే సమాధానం వస్తుంది. ఆదర్శవంతమైన సమాజం కోసం సావిత్రిబాయి పూలేను స్ఫూర్తిగా తీసుకుని మహిళలు ముందురావాల్సిన అవసరం ఉంది.

మొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే

ఆధిపత్య వర్గాలను ధిక్కరించి పాఠశాలలను ప్రారంభించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా నిలిచింది సావిత్రిబాయి పూలే. బహుజనులకు మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారు. సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా కేవలం నాలుగేళ్లలో గ్రామీణ 20 పాఠశాలలను ప్రారంభించి ఉచితంగా విద్యను అందించారు. ఈ సందర్భంగా అనేక అవమానాలు భరించారు. పూలే దంపతులను గృహ బహిష్కరణకు గురి చేశారు అగ్రవర్ణాలు. స్త్రీలు, దళితుల విద్యావ్యాప్తికి కృషి చేసిన మొదట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే. సంప్రదాయ కట్టుబాట్లను ఛేదించి ఉన్నత ఆశయం కోసం శ్రమించిన సావిత్రిబాయి పూలేను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్మరించుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఆమె సామాజిక సేవలను గుర్తించిన ఆమె గౌరవార్థం మహారాష్ట్ర ప్రభుత్వం యూనివర్శిటీ ఆఫ్ పూణేను 'సావిత్రిబాయి పూలే యూనివర్శిటీ ఆఫ్ పూణే'గా పేరు మార్చారు.

అన్నిటా సంచలనమే

ఆడపిల్లగా చదువుకోవటం, ఆమె ఇతరులకు విద్యనేర్పటం, దళితులను అక్కున చేర్చుకోవటం, లింగవివక్షను వ్యతిరేకించటం ఇలా అన్ని సంచలనమే. చివరికి భర్త చితికి నిప్పు చెట్టిన తొలి భారతీయ మహిళ సావిత్రిబాయి పూలే. 1897లో ప్లేగు వ్యాధి పూణే నగరాన్ని వణికించింది. అందరూ ఇతర ప్రాంతాలకు పారిపోయారు. సావిత్రి బాయిపూలే, ఆమె కుమారుడు యశ్వంత్ వ్యాధిగ్రస్తులకు సేవ చేశారు. చివరికి ఆ ప్లేగు వ్యాధితో ఆమె 1897 మార్చి 10వ తేదిన ఈ లోకం విడిచివెళ్లిపోయారు.


గుర్తు తెలియని శవం నాటికలోని ఓ సన్నివేశం

సందేశాత్మకంగా సాంఘిక నాటికలు

ప్రజాశక్తి - సత్యనారాయణపురం

మహతి క్రియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంఘినాటకోత్సవాలు అలరిస్తున్నాయి. భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో రెండవ రోజు ప్రదర్శించిన నాటికలు సందేశాత్మకంగా సాగాయి. మంగళవారం మూడు నాటికలను ప్రదర్శించారు.

భళా డింగరి

నంద్యాలకు చెందిన కళారాధన, గురురాజ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు నటించిన 'భళా డింగరి' నాటక ప్రశంసలు పొందింది. పిల్లలను విద్యావంతులను చేయటంతో పాటు సంస్కారవంతంగా పెరిగేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందనేది ఈ నాటిక సారాంశం. చిన్నారులు ఏ మాత్రం బిడియం లేకుండా చక్కగా నటించారు. రచన బి.కమలాకర్, దర్శకత్వం డాక్టర్ జి.రవికృష్ణ. సంగీతం. టి.సాంబశివరావు.

2) పచ్చ చందురుడు

పెద కాకానికి చెందిన గంగోత్రి వారు ప్రదర్శించిన పచ్చ చందురుడు' నాటిక రైతు అనే వాడు ఎంత కష్టం వచ్చినా భూమిని నమ్ముకోవాలే తప్ప భూమి అమ్ముకోకూడదని సందేశంతో ముగుస్తుంది. రైతులకు భూమిపై ఉండే మమకారం 'పచ్చ చందురుడు'లో తెలియజేస్తారు. కథా రచయిత దివంగత డాక్టర్ జి.వి.కృష్ణారావు, నాటక రచయిత డాక్టర్ బొక్కా శ్రీనివాసరావు, దర్శకత్వం నాయుడు గోపి. సంగీతం సాంబశివరావు.


భళా డింగరి బాలల నాటికలోని ఓ సన్నివేశం

గుర్తు తెలియని శవం

విజయవాడకు చెందిన జనశ్రేణి వారు ప్రదర్శించిన 'గుర్తు తెలియని శవం' నాటిక ధనం వల్ల అనుబంధాలు మాయం అవుతాయని, డబ్బు కన్నవారు, తోబుట్టువుల ప్రేమను ఎండమావులుగా మారుస్తుంది. ప్రేమ, పేదరికం మధ్య జరిగిన సంఘర్షణ అంతర్మధనం, ఆత్మాహుతే 'గుర్తు తెలియని శవం'. మూలకథ ఎ.ఎస్.జగన్నాధశర్మ, నాటకీకరణ యల్లాప్రగడ భాస్కరరావు, దర్శకత్వం వై.ఎస్.కృష్ణేశ్వరరావు.

సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలి

జన్మభూమిలో జలీల్‌ఖాన్

ప్రజాశక్తి- భవానీపురం

అర్హులందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందిపుచ్చుకుని ఆర్థిక ఇబ్బందులను తొలగించుకోవాలని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. ఐదో విడుత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం 27, 28 డివిజన్లలో మంగళవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 27వ డివిజన్ కార్పొరేటర్ షేక్ హబీబుల్లా ఆధ్వర్యంలో భవానీపురం, మసీదు వీధి నందు నిర్వహించిన జన్మభూమిలో ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పాల్గొని ప్రభుత్వాధికారులు, స్థానిక ప్రజల సమక్షంలో జన్మభూమి నోడల్ అధికారి, ఇఇ కోటేశ్వరరావు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జలీల్‌ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సిఐటియు వినతి : డివిజన్‌లో జరిగిన జన్మభూమిలో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కృష్ణా జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.సుబ్బారెడ్డి, పశ్చిమ సిటీ అధ్యక్షులు ఎ.పెద్దిరాజులు ఎమ్మెల్యేకు విజ్ఞాపన పత్రంతో కూడిన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ళ మంజూరు చేయాలని, కార్మిక శాఖలో సంక్షేమ బోర్డులో పేరు నమోదయిన ప్రతి కార్మికునికి రూ.3 వేలు పింఛన్ ఇవ్వాలని, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, సంక్షేమ బోర్డును చంద్రన్న బీమాలో కలపొద్దని కోరారు. భవన నిర్మాణ కార్మికుడికి సహజ మరణాలకు బోర్డు ద్వారా రూ. 2 లక్షలు ఇవ్వాలని తెలిపారు.



జలీల్‌ఖాన్‌కు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు, వైసిపి నాయకులు

వైసిపి వినతి : వైసిపి 27వ డివిజన్ అధ్యక్షుడు యరడ్ల ఆంజనేయరెడ్డి, ట్రావెల్స్ ఖాదర్ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. దుర్గా ఫ్లైఓవర్ నిర్మాణం కారణంగా గట్టువెనుక ప్రాంత ప్రజలు ఇనేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం ద్విచక్ర వాహనాలను దుర్గగుడివైపు ప్రయాణించేటట్లు చూడాలని, పున్నమిఘాట్ పక్కన గల హిందూ స్మశాన వాటికలో వసతులను కల్పించాలన్నారు. హరిజనవాడలో కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

28వ డివిజన్‌లో....: 28వ డివిజన్‌లో కార్పొరేటర్ యేదుపాటి రామయ్య అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం స్థానిక హెచ్.బి.కాలనీలోని వియంసి కళ్యాణ మండపంలో జరిగింది. ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె. నాగుల్‌మీరా, ఎ.పి. హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ వర్ల రామయ్య, నగరపాలక సంస్థ పి.ఓ.యు.సి.డి. సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్న జన్మభూమిలో తొలుత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రామయ్య మాట్లాడుతూ తమ డివిజన్‌ను అన్నివిధాలుగా అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అర్హులకు రేషన్ కార్డులు, చంద్రన్న బీమా పంపిణీ చేశారు. అలాగే గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. స్వయం సహాయ సంఘ సభ్యులకు బ్యాంకే రుణ సౌకర్యం చెక్కు అందజేశారు. కార్యక్రమంలో 27, 28 డివిజన్ల అధ్యక్షులు పి.వి సుబ్బయ్య, పత్తి నాగేశ్వరరావు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షేక్ ఖాజా, టిడిపి అధికార ప్రతినిధి వేమూరి మల్లికార్జునరావు, అబ్దుల్ వాహెద్, ఎమ్మెల్సీ ఆఫీసు ఇన్‌చార్జ్ కాంగ్రెగుల రవీంద్ర, బెనర్జీ, కోవి మహేంద్ర, ప్రజలు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌టిసి ఇడిఎ వెంకటేశ్వరరావు

క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- భవానీపురం

ఎపిఎస్ ఆర్‌టిసి బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆర్‌టిసి ఇడిఎ వెంకటేశ్వరరావు మంగళవారం విడుదల చేయించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ జనరల్ సెక్రటరీ బి.కేదారేశ్వరరావు, ఎస్‌పి శేషగిరిరావు, రీజనల్ కమిటీ నాయకులు కె.రాంబాబు, ఆర్.శివలు ఆర్‌టిసి ఇడిఎ వెంకటేశ్వరరావును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్టీసీకి మెరుగైన సేవలందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించాలని తెలిపారు.


వెలంపల్లిని అభినందిస్తున్న వైసిపి నాయకులు

వైసిపి జెండా ఎగరడం ఖాయం : వెలంపల్లి

ప్రజాశక్తి -వన్‌టౌన్

2019లో జరిగే ఎన్నికలలో వైసిపి జెండా ఎగరడం ఖాయమని నగర వైసిపి అధ్యక్షులు వెలంపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో నగర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి రాజ సుకుమార్ నియమితులైన సందర్భంగా వెలంపల్లిని కలవడానికి వచ్చారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర సహాయ కార్యదర్శి మైలవరపు దుర్గారావు, రాష్ట్ర ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి బుదాల శ్రీనివాసరావు, నగర కార్యదర్శులు పూనూరి సతీష్ రాజు, టి.ఇంద్ర, పలు డివిజన్ల అధ్యక్షులు వెన్నం రజనీ, కంపా గంగాధర్, బట్టిపాటి శివ, కనిశెట్టి లక్ష్మణరావు, విక్రమ్ అమర్లపూడి, ఎం.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

ప్రజాశక్తి- భవానీపురం

స్థానిక భవానీపురం హౌసింగ్ బోర్డు కాలనీలో గల ఆల్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక మంగళవారం జరిగింది. కార్యక్రమానికి పాత అధ్యక్ష, కార్యదర్శులతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొని నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొల్లూరు భాస్కరరావు, ఉపాధ్యక్షులుగా మట్టా సత్యనారాయణ, యెనిగళ్ల సుబ్బారావు, కార్యదర్శిగా సందక కృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా షేక్ నాగూర్ భాష, మొగిలిచెర్ల వెంకయ్య, సహాయ కార్యదర్శులుగా జి.వి.వి.ఉమామహేశ్వరరావు, జి.వి.సుబ్బయ్య, కోశాధికారిగా సగుటూరు గోపాలశెట్టి తదితరులు ఎంపికయ్యారు.

పారిశుధ్యం మెరుగుదలకు కృషి చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ

శానిటేషన్ మెరుగుదలకు కృషి చేసి, ర్యాంకింగ్‌లో మంచి ర్యాంకు సాధించడానికి ప్రజారోగ్య విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ జె.నివాస్ అధికారులను ఆదేశించారు. నగరంలో బహిరంగ మలమూత్ర విసర్జన జరుగు ప్రదేశాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూడటంతో పాటు స్వచ్ఛ గ్రహీతలను అందుబాటులో ఉంచాలని కమిషనర్ ఆదేశించారు. కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి, రథం సెంటర్, సితార జంక్షన్, గొల్లపూడి బైపాస్, కబేళా సెంటర్, మిల్క్ ప్రాజెక్టు తదితర ప్రాంతాల్లో శానిటేషన్ పరిస్థితిని కమిషనర్ పరిశీలించి ప్రజారోగ్య విభాగం అధికారులకు పలు సూచనలు చేశారు. మలమూత్ర విసర్జన చేయకుండా చూడటంతో పాటు ఆయా ప్రాంతాలను శుభ్రపరిచి, రంగు రంగుల రంగవళికలతో పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాలని కోరారు. గొల్లపూడి బైపాస్ రోడ్డు ఇరువైపుల మట్టి గుట్టలను చదును చేయాలన్నారు. డ్రైయిన్లలో మురుగునీటి ప్రవాహం సక్రమంగా జరిగేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి చీఫ్ ఇంజినీర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, హెల్తాఫీసర్ డాక్టర్ ఎన్ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.


శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

ఫుట్‌బాల్ టోర్నీకి కృష్ణా జిల్లా జట్టు

ప్రజాశక్తి -విజయవాడ స్పోర్ట్స్

త్వరలో విశాఖపట్నంలో జరుగనున్న ఫుట్‌బాల్ టోర్నీకి కృష్ణా జిల్లా జట్టు హాజరుకానుంది. కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ సంఘం ప్రతినిధులు మంగళవారం జిల్లా జట్టు వివరాలను తెలియజేశారు. జట్టులో జి.సాయికిషోర్, డి.జగపతి బాబు, టి.రాజేష్, పి.శివకుమార్, కె.దీపర్ చందూ, బి.రాజ్ కుమార్, పి.జాషువా, కె.సతీష్, బి.ప్రేమ తేజ్, డి.యేసు బాబు, కృష్ణ చైతన్య, కె.సుగుణా బాబు, వై.రాంబాబు, ఎం.లీలా మనోహర్, ఎం.అశోక్, సి.హెచ్.చాణిక్య, ఎం.వంశీ తదితరులు ఉన్నట్లు తెలిపారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి -ఇంద్రకీలాద్రి

దుర్గమ్మ నిత్యాన్నదానం పథకానికి నగరానికి చెందిన దాత రూ.1,11,116 విరాళంగా అందజేశారు. సూర్యారావుపేట ప్రాంతానికి చెందిన పొట్లూరి రవి కుమార్ కుటుంబ సభ్యులతో మంగళవారం అమ్మవారి అన్నదానానికి విరాళం అందచేశారు. దీంతో ఆలయ సిబ్బంది ఆయనకు అమ్మవారి అంతరాలయ దర్శనం కల్పించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేశారు.

పల్లకీ సేవ : డిసెంబర్ 31 నుండి జనవరి 2వ తేదీ వరకు దుర్గగుడిలో జరుగుతున్న నటరాజ స్వామి శివకామసుందరీ దేవి కళ్యాణోత్సవం మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా దుర్గగుడి రాజగోపురం ఎదుట స్వామి వార్ల పల్లకి సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి చిత్రపటం అందిస్తున్న అధికారులు

7న ఉచిత వైద్య శిబిరం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి- భవానీపురం

స్థానిక గట్టువెనుక ప్రాంతానికి చెందిన కుండనాల భాస్కరరావు 13వ వర్ధంతి సందర్భంగా ఈ నెల 7వ తేదీన ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సిఐటియు వెస్ట్ సిటీ ప్రధాన కార్యదర్శి బోయి సత్యబాబు తెలిపారు. మంగళవారం విద్యాధరపురం చెరువు సెంటర్‌లో గల బిటిఆర్ భవన్‌లో సిఐటియు వెస్ట్ సిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం బోయి సత్యబాబు మాట్లాడుతూ భాస్కరరావు డివైఎఫ్ఐ నగర అధ్యక్షులుగా, కార్యదర్శిగా ఎన్నో సేవలందించారని గుర్తుచేశారు. ఆర్‌టిసిలో పనిచేస్తూనే కార్మికుల సమస్యలపై స్పందిస్తూ ముందుకు సాగేవారని చెప్పారు. తుదిశ్వాస విడిచే వరకూ సమాజ సేవకు కృషి చేసిన భాస్కరరావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆయన వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 7న విద్యాధరపురం చెరువు సెంటర్ వి.వి.రాజు స్మారక అల్లూరి సీతారామరాజు గ్రంథాలయం వద్ద రక్త పరీక్షలు, కిడ్నీ పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో సిఐటియు వెస్ట్ సిటీ జోన్ అధ్యక్షుడు ఇ.వి.నారాయణ, కార్యదర్శి ఎల్.మోహన్‌రావు, అల్యూమినియం పార్టీషన్, సీలింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కుండనాల అనిల్ వంశీ, వాడపల్లి రాజు, హాకర్స్ యూనియన్ నాయకుడు ఎం.విజయభాస్కర్, గంథం అంజి తదితరులు పాల్గొన్నారు.

పరిపాలనలో విఫలమైన
మేయర్ రాజీనామా చేయాలి : పుణ్యశీల

ప్రజాశక్తి - విజయవాడ

పాలన పరంగా అన్ని రకాలుగా ఘోరంగా విఫలమైన నగర మేయర్ కోనేరు శ్రీధర్ తక్షణం రాజీనామా చేయాలని వైఎస్ఆర్‌సిపి ఫ్లోర్‌లీడర్ బి.పుణ్యశీల డిమాండ్ చేశారు. కార్పొరేషన్‌లోని తన ఛాంబర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కౌన్సిల్ నిర్వహించడంలో కానీ, అధికార టిడిపి కార్పొరేటర్లను కంట్రోల్‌లో ఉంచడంలో తనకు సాధ్యం కావడం లేదని గత నెల 30న నిర్వహించిన మీడియా సాక్షిగా స్వయంగా మేయర్ వాపోవడాన్ని బట్టి తన అసమర్థతను బయట పెట్టుకున్నారని పేర్కొన్నారు. సమర్థత లేనప్పుడు పక్కకు తప్పుకుంటే మంచిదని పేర్కొన్నారు. నగరంలో ఎటువంటి అభివృద్ధి లేదని, ప్రజలు పలు కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారని, దాని నుంచి ప్రజలను దారి మళ్లించడానికి మేయర్ పలు నాటకాలాడుతున్నాడని దుయ్యబట్టారు. అధికార టిడిపి ముఠా కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతూ, పాలనను పూర్తిగా విస్మరించిందన్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం పక్కన రెండు షాపులను దళితులకు కేటాయించవచ్చునని స్టాండింగ్ కమిటీ మెజార్టీ నిర్ణయం ప్రకారం తీర్మానించి నెల రోజులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పుణ్యశీల

అవుతున్నా, నేటి వరకు మేయర్ సంతకం చేయకపోవడం ఆయన నియంతృత్వానికి నిదర్శనమన్నారు. స్టాండింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయంపై రెండు రోజుల్లోపు మేయర్ సంతకం చేయాల్సి ఉంటుందన్నారు. రాజ్యాంగం ప్రకారం సక్రమించిన హక్కులను ఆయన కాలరాస్తున్నారని విమర్శించారు. ఇందిరాగాంధీ స్టేడియం వద్ద షాపుల లీజుల వ్యవహారంలో ఏవైనా అక్రమాలు జరిగినట్లు రుజువైతే వాటిపై సమగ్ర విచారణ చేసుకోవాలే తప్పా, ఈ రకంగా కాలయాపన చేయరాదన్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఇదే షాపుల అంశం చర్చకు వచ్చిన సందర్భంలో మెజార్టీ సభ్యుల నిర్ణయం మేరకు దళితులకు కేటాయిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నామని చెప్పిన మేయర్, అదే అంశంపై రద్దు చేయాలని మంత్రికి, ఎంపి, ఇతర ప్రజాప్రతినిధులకు ఆయన లేఖ రాయడంలో ఆంతర్యం ఏమిటని దుయ్యబట్టారు. ఒకే అంశాన్ని ఇన్ని రోజుల పాటు మేయర్ రాద్ధాంతం చేయడం మానుకోకపోతే అధికార టిడిపి పరువు వీధుల పాలవుతుందని పేర్కొన్నారు. వివాదం నడుస్తున్న షాపుల వ్యవహారంపై తక్షణం ఏదో ఒక నిర్ణయం మేయర్ తీసుకోవాలని డిమాండ్ చేశారు. 010 పద్దు ద్వారా ఉద్యోగ, కార్మికులకు వేతనాలు ఇప్పించడంలో అధికార టిడిపి ఘోరంగా విఫలమయిందన్నారు. గత మూడున్నర సంవత్సరాల నుంచి 010 పద్దు అధికార టిడిపి ఉద్యోగ, కార్మికులకు ఊరిస్తుందన్నారు. అర్థాంతరంగా నిలిచిపోయిన జెఎన్ఎన్‌యుఆర్ఎం గృహాల నిర్మాణ కోసం రూ. 100 కోట్ల రుణం, విఎంసిలోని రూ.32 కోట్ల కొత్త బిల్డింగ్ నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయి, ఐదారు కోట్లు ఇప్పటికే ఖర్చు చేశారని, దీని వ్యవహారంలో చేసిన ఖర్చు బూడిదలో పోసిన పన్నీరని పేర్కొన్నారు. నగరానికి ఎంతో ముఖ్యమైన స్ట్రామ్ వాటర్ డ్రైయినేజ్ పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందగా తయారయిందన్నారు. కౌన్సిల్ నిర్వహణలో కానీ, అభివృద్ధి సాధించడంలో అధికార టిడిపి పూర్తిగా విఫలమయిందని, దీనిలో మేయర్ పూర్తి బాధ్యత వహించి తక్షణం రాజీనామా చేసి దిగిపోవాలని కోరారు. లేనట్లయితే రానున్న రోజుల్లో నగర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



గర్భిణులకు చీరలు అందిస్తున్న గద్దె రామమోహన్‌రావు

7వ డివిజన్‌లో జన్మభూమి

ప్రజాశక్తి - మొగల్రాజపురం

కొండ ప్రాంతాలకు కృష్ణా నీటిని అందించిన ఘనత టిడిపి ప్రభుత్వానిదేనని తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక ఏడో డివిజన్‌లోని సిఎస్ఐ స్కూల్ ఆవరణలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. జన్మభూమి అంటే రాజకీయ కార్యక్రమం కాకుండా మన కోసం నిర్వహించుకునే కార్యక్రమమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించడంలో నగరం ముందంజలో ఉందన్నారు. రేషన్ కార్డులు, పింఛన్లు అనేవి పేదల హక్కుఅని అన్నారు. ఈ సందర్భంగా 25 మంది గర్భిణులకు గద్దె రామమోహన్ సీమంతాలు నిర్వహించి, సొంత ఖర్చులతో చీరలను అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి టీమ్ లీడర్ కోటేశ్వరరావు, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దోమకొండ జ్యోతి రత్నాకర్, సివిల్ సప్లయ్ అధికారి శివప్రసాద్, కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, లింగమనేని శివరామప్రసాద్, అన్నే వీరభోగ వసంతరాయలు, కరుణ కుమారి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జిల్లా వార్తలు

ప్రజాశక్తి 2018 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ

ప్రజాశక్తి దిన పత్రిక నైతిక విలువలు పా టిస్తూ వాస్తవాలను వెలు గులోకి తీసుకు వస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహే శ్వరరావు అన్నారు. నందిగామ పోలీసుస్టేషన్ నూతన భవనం పరిశీలించారు. అనంతరం ప్రజాశక్తి 2018 క్యాలెండరును ఆవిష్కరించారు. ప్రజాశక్తి దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి టి.రాధేష్ మురళీ, ప్రజాశక్తి విలేకరి ఎ.వి.నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టరు రాటకొండ కోటేశ్వరరావు, కాంట్రాక్టరు కొంగర మోహనమూర్తి, శాప్ డైరె క్టరు బండారు హనుమంతురావు, నందిగామ రూరల్ సిఐ ఎ ఎన్ఎన్ మూర్తి, ఎస్ఐ వేల్పుల ఏసోబు పాల్గొన్నారు.

యలమంచిలి వర్ధంతి



యలమంచిలి వర్ధంతికి అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్

మాజీ ఎంఎల్ఎ యలమంచిలి నాగేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం మంగళవారం తూర్పు నియోజకవర్గంలో పలు డివిజన్లలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాలన్నింటికీ మాజీ ఎంఎల్ఎ యలమంచిలి రవి హాజరై ప్రజలకు దుస్తులు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే నగరంలోని పలు చోట్ల యలమంచిలి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో జరిగిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. పేద ప్రజలకు బాదం పాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం అన్నదానం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా యలమంచిలి రవి మాట్లాడుతూ నాగేశ్వరరావు మహన్నత వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో నడిచే విధంగా నేటి తరం రాజకీయనాయకులు, యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. కంకిపాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి అనుచరులు మోహన్, యశోద రాజు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డేవిడ్

సమ్మె విజయాలపై సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ

సమ్మె సందర్భంగా పోరాడి సాధించుకున్న విజయాలకు సంబంధించిన అంశాలను మున్సిపల్ కార్మికులకు నాయకులు వివరించారు. ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ జ్యోతిబాస్, ఎం డేవిడ్‌లు 25వ డివిజన్‌లోని మల్లికార్జునపేట శానిటేషన్ డివిజన్ వద్ద కార్మికుల నుద్దేశించి మాట్లాడారు. 279 జీఓకు వ్యతిరేకంగా గత నెల 18 నుంచి 22 వరకు జరిగిన సమ్మెలో పలు డిమాండ్స్‌ను సాధించుకోవడం జరిగిందన్నారు. 279 జీఓ ప్రకారం దానిని పూర్తిగా రద్దు చేయాలని మున్సిపల్ జెసి నాయకులు చర్చల సందర్భంగా మంత్రులను అడిగిన దానిపై కార్మికుల్లో ఏ ఒక్కరినీ తొలగించబోమని వారు స్పష్టం చేసినట్లు నాయకులు వివరించారు. 151 జీఓ ప్రకారం రూ. 12 వేల చొప్పున వేతనాలు పెంచుతామని హామీనిచ్చినట్లు తెలిపారు. వీటితో పాటు వారాంతపు సెలవులు, సమ్మెకాలపు వేతనం తదితర డిమాండ్స్‌ను సాధించుకోవడం జరిగిందన్నారు. పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అనడానికి సమ్మె నిదర్శనమన్నారు. రానున్న రోజుల్లో సిఐటియు జరిపే పోరాటాల్లోకి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ కార్మికులతో పాటు నాయకులు వి.సాంబులు పాల్గొన్నారు.

దాళ్వాకు సన్నద్ధం



ఏపుగా పెరుగుతున్న దాళ్వా వరి నారు

ప్రజాశక్తి - పెనమలూరు

ఖరీఫ్ వరి కోతలు, నూర్పిళ్లు పూర్తవడంతో పెనమలూరు మండలంలోని రైతాంగం దాళ్వా వరిసాగుకు సన్నద్ధమవుతోంది. అనేక సంవత్సరాల నుండి సంప్రదాయంలో భాగంగా రైతాంగం వరికోతలు పూర్తికాగానే మిగిలిన వరి మోదులకు నిప్పు అంటించి పొలాలను సాగుకు దున్నడానికి సిద్ధం చేస్తారు. జిల్లా కలెక్టర్ పొలాల్లో వరి మోదులను కాల్చొద్దని, చెత్తను కాల్చి కాలుష్యానికి కారణమైన సంబంధిత రైతు, దానిని నియంత్రించని స్థానిక విఆర్ఒలపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో రైతాంగంలో పలు విమర్శలకు దారితీస్తోంది. ఏతావాతా రైతులు యంత్రాల సాయంతో వరిపొలాల దుక్కులు దున్ని దాళ్వా పంటకు సిద్ధం చేశారు. మండలంలోని పెనమలూరు, చోడవరం, వణుకూరు, గంగూరు, పోరంకి, కానూరు, పెద్దపులిపాక తదితర గ్రామాల రైతులు కోతల అనంతరం వరిపొలాలలో చెత్తను శుభ్రం చేసి దుక్కులు దున్ని దాళ్వా (రబీ) పంట వేయడానికి పనులు చెకచెకా చేస్తున్నారు. ఖరీఫ్‌లో వాతావరణం అనుకూలించడంతో పంటల దిగుబడి ఎకరాకు నలబై బస్తాలు వస్తుందని భావించినప్పటికీ మధ్యలో అననుకూల పరిస్థితులు గింజ పట్టే సమయంలో రావటంతో ఎకరా 35 బస్తాల దిగుబడి వచ్చినదని రైతులు తెలిపారు. ఖరీఫ్‌లో దిగుబడి రైతులకు పెద్దగా లాభదాయకం కానప్పటికీ, నష్టం మాత్రం రాలేదని రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఈ ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కంటే ప్రయివేట్ మిల్లర్లు, వ్యాపారస్తులు ఎక్కువ ధరతో కొనుగోళ్లు జరపడంతో మద్దతు కేంద్రాలకు ఆదరణ లేక వెలవెల బోతున్నాయి. ప్రభుత్వం 75 కేజీల బస్తాకు రూ. 1192లు మొదటిరకం, రెండో రకం ధాన్యం రూ.1152లు ప్రకటించినప్పటికీ బయట వ్యాపారస్తులు ఎక్కువ ధర ఇచ్చి కొనుగోళ్లు జరపడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బస్తాల ఖర్చు, రవాణా ఖర్చులు భరించవలే కాక, పొలాల దగ్గరకు వెళ్లి కాటా పెట్టడంతో ప్రభుత్వ మద్దతు ధర కేంద్రాలు రైతు ఆదరణ నోచుకోక తమ విధానాలను సమీక్షించుకోవాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి ఏర్పడింది.

ఈ సంవత్సర ఖరీఫ్ సీజన్లో మండలంలో 9 వేల ఎకరాల్లో వరి పంట సాగయింది. దాళ్వాకు 2300 ఎకరాలు వేయడానికి రైతాంగం నార్లు పోసి సిద్ధంగా ఉంచాయని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ప్రజాశక్తితో తెలిపారు. జనవరి మొదటి వారంలో దాళ్వా పనులను రైతులు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

పెనమలూరు మండలంలో వరిని ఎక్కువశాతం బోర్ల కిందే రైతులు సాగుచేస్తున్నారు. నీటి పారుదల అవకాశం ఉన్న గ్రామాలకు, సాగునీటి కాలువలు, తూములు సరిగా లేక ప్రధాన కాలువ నీరు పారే పరిస్థితి లేక నూటికి 90 శాతం బోర్లు ఆధారంగానే మండలంలో వరి సాగు చేస్తున్నారు. దీని వల్ల కరెంటు ఖర్చులు, మోటారు వ్యయం, బోర్ల తవ్వకం మూలంగా పంట ఉత్పత్తికి పెట్టే వ్యయం పెరిగి ఆదాయం మామూలుగానే ఉంటుందని పలువురు రైతులు తెలిపారు. దాళ్వా సాగుతో ఆదాయ పరిస్థితి కొంచం ఆశాజనకంగా ఉండవచ్చని మండలంలోని రైతులు అభిప్రాయపడుతున్నారు. దాళ్వా వరి పంటకైనా మద్దతు ధర పెంచాలని, తేమ శాతం పేరుతో కొర్రీలు లేకుండా రైతు కళ్లాల దగ్గరకు వెళ్లి కొనుగోళ్లు జరపాలని, ధాన్యం రవాణా, కాటా ఖర్చులు భరించాలని మండలంలోని రైతాంగం ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని డిమాండు చేస్తోంది.



దుక్కులను సిద్ధం చేస్తున్న రైతులు

సీడ్ యాక్సెస్ రోడ్డుపై ఆందోళన

సమస్యలపై సిపిఎం వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని 1, 20, 22 వార్డుల్లో మంగళవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఆయా వార్డుల్లో కౌన్సిలర్లు కేశి వెంకటేశ్వరరావు, చిన్నపోతుల సుబ్బారావు, కె.లక్ష్మి, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబునాయుడు ఉపన్యాసాన్ని వివరించారు. చంద్రన్నబీమా కింద నాలుగు కార్డులు అందజేసి సభ ముగించారు. కొత్త ఇళ్ళకోసం 80 మంది దరఖాస్తు చేసుకోగా స్థలాల కోసం 103 మంది కార్డుల కోసం 220 మంది, పింఛన్లకోసం 84 మంది దరఖాస్తులు చేసుకున్నారు. మూడు వార్డుల్లో 71 కార్డులు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా మణిపాల్ ఆసుపత్రి నుండి రాజధాని అమరావతి వరకు వెళుతున్న సీడ్ యాక్సెస్ రోడ్డు బాధితులు అధికారులకు వైసిపి కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ఆధ్వర్యంలో అర్జీ అందజేశారు. గత నెల 19వ తేదీ సీడ్ యాక్సెస్ రోడ్డుకోసం 11.1 ప్రిలిమినరీ (ప్రాథమిక) భూసేకరణ నోటిఫికేషన్ పత్రికల్లో చూశామని ఆందోళన వ్యక్తం చేశారు. అభ్యంతరాలు ఉంటే 60 రోజుల్లోపుగా తెలియ జేయాలని అందులో కోరిన సంగతిని అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ ప్రకటనకు ముందు చట్టప్రకారం భూసేకరణ చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం సామాజిక ప్రభావ అధ్యయన నివేదిక, సెక్షన్ 7 ప్రకారం నిపుణుల కమిటీ వివరాలు నివేదిక,సెక్షన్ 8 ప్రకారం ప్రభుత్వ అధ్యయన నివేదిక (సారాంశం)లను తెలుగులో మాకు అందజేయవలసిందిగా కోరారు. జన్మభూమిలో ఇచ్చిన ఈ వినతిని తాడేపల్లి తహశీల్దార్, గుంటూరు ఆర్‌డిఓ, కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు కూడా పంపిస్తున్నట్లు తెలిపారు. సభలో తాడేపల్లి మున్సిపల్ కమిషనర్ బిక్కిరెడ్డి శివారెడ్డి, చైర్‌పర్సన్ కె.మహాలక్ష్మి, మేకా వెంకటరామిరెడ్డి, వివిధ ప్రజాసంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై సిపిఎం అర్జీలు

తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలపై సిపిఎం నాయకులు జన్మభూమి సభల్లో వినతి పత్రాలు అందజేశారు. విజయవాడ కృష్ణవైపు కట్టరోడ్డుపై లేస్తున్న దుమ్ము, ధూళితో ఇళ్లలో ఉండలేకపోతున్నామని బాధితుల తరపున సిపిఎం నాయకులు అర్జీ ఇచ్చారు. వండుకున్న ఆహారపదార్థాలు కూడా



సీడ్ యాక్సెస్ రోడ్డుపై అధికారులకు వివరిస్తున్న పట్టణ కన్వీనర్ వేణుగోపాలసోమిరెడ్డి

తినలేకపోతున్నామని అందులో పేర్కొన్నారు. సిహెచ్.భుజంగరావు ఇంటి వద్ద గల ర్యాంపు పై నుండి మట్టి, ఇసుక తోలకాలు జరిపే ట్రాక్టర్లు, లారీలు తిరగడం వలన ఇళ్లపై ఎప్పుడు వాహనాలు పడి ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని స్థానికులు వాపోతున్నారు. అధికారుల దృష్టికి ఈ సమస్య తీసుకొచ్చినా పరిష్కరించలేదని పేర్కొన్నారు. మహానాడు, సుందరయ్యనగర్ ప్రాంతాల్లో నివాసమంటున్న పేదల స్థలాలను రెగ్యులరైజేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ప్రస్తుతం చౌకధరల దుకాణాల ద్వారా నడుస్తున్న ప్రజాపంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికే మాల్స్‌ను తీసుకొస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలోపట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పి.గిరిజ, సిహెచ్.భుజంగరావు, పి.రామచంద్రరావు, బొబ్బిలి రామారావు, వెన్నపూస మాల్యాద్రి రెడ్డి, దొడ్డిపాటి వెంకటేశ్వర్లు, తూము విజయలక్ష్మి, దొంతిరెడ్డి విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

అవినీతి తగ్గితే చైనాకన్నా ముందుంటాం

సూర్యదేవర మహేంద్రదేవ్

ప్రజాశక్తి - దుగ్గిరాల

మనదేశంలో అవినీతి తగ్గినట్లయితే చైనాకన్నా ముందు అగ్రస్థానంలో ఉంటామని ఇండియన్ ఎకనమిక్ అసోసియేషన్ అధ్యక్షులు సూర్యదేవర మహేంద్రదేవ్ అన్నారు. మండలంలోని తుమ్మపూడి గ్రామంలో ఆయన స్వగృహంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించడానికి వచ్చిన ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డితో ఆయన అనేక విషయాలు చర్చించారు. ఇండియన్ ఎకనమిక్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు ఆయనను అభినందించారు. గతంలో ఆయన కేంద్ర వ్యవసాయ ఉత్పత్తుల ధరల నిర్ధారక సంఘం అధ్యక్షులుగా కూడా పనిచేశారు. రైతుల కోసం ఏమైనా చేయాలని ఎమ్మెల్యే కోరారు. గుంటూరులో జరుగుతున్న సేంద్రియ వ్యవసాయ పతకంపై డాక్టర్ పాలేకర్ విధానాలు వ్యవసాయ పంటల ఉత్పత్తి ధరలతోపాటు పలు అంశాలు చర్చించారు. దేశ ఆర్థిక వ్యవస్థను గురించి మాట్లాడుతూ అవినీతి చీడపురుగులా తయారైందని దాన్ని తగ్గించ గలిగితే అభివృద్ధిలో చైనా కన్నా ముందుంటా మన్నారు. అంతకుముందు డిజిపి మాలకొండ య్యకూడ మర్యాదపూర్వకంగా మహేంద్రదేవ్‌ను కలిశారు. హైదరా బాద్‌లో వారివురికి ఉన్న పాత పరిచయాల దృష్ట్యా మహేం ద్రదేవ్‌ను అభినందించడానికి డిజిపి ఆయన స్వగృహానికి వచ్చారు. స్థానికులు కూడా ఆయనను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యేతోపాటు జడ్పిటిసి ఏళ్ళజయలక్ష్మి, మాజీ మార్కెటింగ్ యార్డు చైర్మన్ పాటిబండ్లకృష్ణప్రసాద్, వైఎస్ఆర్‌సిపి మండల అధ్యక్షులు ఎడ్ల సాయికృష్ణ, సిపిఎం నాయకులు వల్లభనేని సాంబశివరావు, స్థానికులు



మహేంద్రదేవ్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే ఆర్‌కె

గుంటుపల్లి రమేష్, సత్యనారాయణ ప్రసాద్, కొత్తపల్లి సాంబశివరావు, వాసిరెడ్డి సాయి పాల్గొన్నారు.

వెంకటపాలెంలో 'జన్మభూమి-మాఊరు'

కార్మికశాఖాధికారిని నియమించాలి : సిఐటియు



సభలో మాట్లాడుతున్న సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి జె.నవీన్ ప్రకాష్

ప్రజాశక్తి-తుళ్ళూరు

రాజధాని ప్రాంత గ్రామాలు వెంకటపాలెం, మందడం పాఠశాలల్లో జన్మభూమి-మాఊరు మంగళవారం జరిగింది. తుళ్ళూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఆయుష్, పశువైద్యశాఖ ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటుచేశారు. రెవెన్యూ సిబ్బంది పట్టాదారుపాసు పుస్తకాలు, ఆధార్ నమోదు కేంద్రాలను తాత్కాలికంగా అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కొందరికి సామాజిక పింఛన్లు, విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీచేశారు. మందడంలో మధ్యాహ్నం అభివృద్ధి-సంక్షేమం పేరుతో స్వయం సహాయక సంఘ సభ్యులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సిఆర్‌డిఎ డిప్యూటీ కలెక్టర్లు పాల్గొన్నా రాజధానికి సంబంధించిన ప్రధానమైన అంశాలేవీ ప్రస్తావనకు రాలేదు. సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ కార్యదర్శి జె.నవీన్‌ప్రకాష్ రాజధానిలో కార్మికశాఖాధికారిని నియమించాల్సిన అవసరం గురించి మాట్లాడారు. మంగళవారం రాజధాని గ్రామం మందడంలో 'జన్మభూమి-మాఊరు' కార్యక్రమం జరిగింది. రాజధాని ప్రాంతంలో భవన నిర్మాణరంగం విస్తరిస్తోందని, అనేక ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో కార్మికులు వివిధ పనుల నిమిత్తం వస్తున్నారని చెప్పారు. వీరికి తమ హక్కులు, భద్రత, కార్మిక చట్టాలను గురించి అవగాహన లేదన్నారు. సచివాలయంలో 8 గంటల పనివిధానం అమలుకావడం లేదన్నారు. వేతనాలు రూ12,500 లు ఇవ్వాల్సిఉండగా రూ. 8వేలు ఇస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతంలో కార్మికశాఖ కార్యాలయం లేకపోవడంతో అమరావతి వెళ్ళాల్సివస్తోందని చెప్పారు. రాజధాని ప్రాంతంలో కార్మికశాఖాధికారిని నియమించాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపీడీవో జె.మోహనరావు స్పందిస్తూ రాతపూర్వకంగా ఇస్తే ప్రభుత్వానికి తెలియజేస్తానని చెప్పారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.పూర్ణచంద్రరావు, ఎంఈవో జి.కోటేశ్వరరావు,ఎంపీపీ వి.పద్మలత, జడ్పీటీసీ బెజవాడ నరేంద్రబాబు, సిఆర్‌డిఏ డిప్యూటీ కలెక్టర్లు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.


గర్భిణులకు శ్రీమంతం

గర్భిణులు వైద్యాధికారుల సూచనలను పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీపీ వడ్లమూడి పద్మలత అన్నారు.మంగళవారం రాజధాని ప్రాంతం,తుళ్ళూరు మండలంలోని వెంకటపాలెంలో జన్మభూమి-మా ఊరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు సీమంతాలు జరిపారు.

క్యాంపస్ న్యూస్



మాట్లాడుతున్న విసి



సమిష్టి కృషితోనే ఐఇఎ

సమావేశాలు విజయవంతం : విసి

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో డిసెంబరు నెల 27 నుండి 30వ తేదీ వరకు జరిగిన భారత ఆర్థికసంఘం (ఐఈఏ) శతవసంతాల సమావేశాలను విజయవంతంగా నిర్వహించడం ఆనందదాయకమని వర్సిటీ విసి ఆచార్య ఎ.రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. వర్సిటీలోని వివిధ కమిటీలకు ధన్యవాదాలు తెలిపేందుకు ఏర్పాటుచేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నాగార్జున యూనివర్సిటీ అందరి సహకారంతో ముందుకు సాగుతుందని ఈ క్రమంలో మరింత అభివృద్ధి సాధించాలంటే ఇదే తరహాలో కృషిచేయాలన్నారు. స్పోర్ట్స్ నిర్వహణలోనూ నాగార్జున యూనివర్సిటీ ముందంజలోఉందని ఏఎన్‌యు అభివృద్ధికి ప్రభుత్వం కూడా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వర్సిటీలో ఐఈఏ సమావేశాలు నిర్వహించేందుకు ప్రోత్సహించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉన్నత విద్యామండలి చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ కె.జాన్‌పాల్, ప్రిన్సిపాళ్ళు నూర్‌బాషా అబ్దుల్, చందన్, ఈ.శ్రీనివాసరెడ్డి, జయరామ్ పాల్గొన్నారు.



వెంకటపాలెం లోని చెరువు

వెంకటపాలెంలోనూ వాకింగ్‌ట్రాక్

ప్రజాశక్తి-తుళ్ళూరు

రాజధాని ప్రాంతం, తుళ్ళూరు మండలంలోని వెంకటపాలెంలోనూ వాకింగ్‌ట్రాక్ నిర్మాణం జరుగుతోంది. పంచాయతీ కార్యాలయం దగ్గర నుంచి చలివేంద్రం వైపుకు వెళ్ళే మార్గంలో ఊరిని ఆనుకొని ఉన్న చెరువును వాకింగ్‌ట్రాక్‌గా మార్చనున్నారు. ఇప్పటికే చెరువు చుట్టూ చదును చేశారు. మండల కేంద్రమైన తుళ్ళూరులో ఎర్రమాను చెరువును ఇప్పటికే వాకింగ్‌ట్రాక్‌గా అభివృద్ధిచేయగా గంటలమ్మ చెరువు వద్ద పనులు జరుగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు వెంకటపాలెం మీదుగా సచివాలయంకు వెళుతుంటారు. దీంతో గ్రామం వెలుపల చెరువు దగ్గరనుంచి చలివేంద్రం వరకు రోడ్డును సుందరంగా తీర్చిదిద్దారు. రోడ్డుకు ఇరుపక్కలా రంగురంగుల పూలమొక్కలతో పచ్చదనం ఉట్టిపడేలా అభివృద్ధి చేశారు. దీంతో అపరిశుభ్రంగా ఉన్న చెరువును కూడా అభివృద్ధి చేయాలన్న తలంపుతో సిఆర్‌డిఎ అధికారులు వాకింగ్‌ట్రాక్‌గా మార్చే ప్రక్రియ చేపట్టారు.

నేడు యోగ శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరిరూరల్

మండలంలోని పెదవడ్లపూడి సాయిబాబ గుడి కళామందిరంలో బుధవారం సాయంత్రం 5గంటలనుండి యోగా శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర యోగా శిక్షణాకేంద్రం కార్యదర్శి ఎ.రత్నకుమారి తెలిపారు. ఈ శిబిరాన్ని సంస్థ వ్యవస్థాపకులు యోగాచార్యులు శ్రీవెంకటేశ్వర యోగి గురూజీ ప్రారంభిస్తారన్నారు. నెలరోజులపాటు జరిగే యోగా శిక్షణలో ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానముద్రలు, ఆహారనియమాలు, ఆధ్యాత్మిక విషయాలు బోధించబడతాయన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం : మంత్రి దేవినేని



పునాదిపాడులో ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తున్న మంత్రి దేవినేని

ప్రజాశక్తి - కంకిపాడు

రాష్ట్ర సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తోందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా అన్నారు. మండలంలోని పునాదిపాడు గ్రామంలో ఐదో విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమం ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. గంగిరెద్దులతో నృత్యాలు, చిన్నారులతో ఆటలు, పాటల పోటీలు, రంగవళ్లలు, సంక్రాంతి వంటకాలు, కోళాటం తదితర ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేవినేని ఉమా మాట్లాడుతూ పట్టిసీమ, పోలవరం ప్రాజెక్టు రెండు కళ్లుగా రాష్ట్రలంలోని రైతులకు సాగునీటి సమస్య తీరుస్తున్నామన్నారు. ఎంపి కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ 2019 నాటికి ఎన్ని అడ్డంకులు ఉన్నా కేంద్ర ప్రభుత్వం సహకారంతో పోలవరం ప్రాజక్టును పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లోని జన్మభూమి సభలను సద్వినియోగ పరుచుకోవాలన్నారు. అనంతరం దేవినేని ఉమా, ఎంపి, ఎంఎల్ఎలు 226 మందికి ఇళ్ల స్థలాలు, 34 కొత్త రేషన్ కార్డులు, వృద్ధాప్య ఫించన్లు పంపిణీ చేశారు. ఆటల పోటీల్లో గెలిపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి జంపాన వెంకటేశ్వరరావు, జడ్పిటిసి సభ్యులు గొంధి శివరామకృష్ణ, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణరెడ్డి, ఎండిఒ కృష్ణమోహన్, తహశీల్దార్ ఎల్లారావు, టిడిపి నాయకులు గొట్టిపాటి రామకృష్ణ, తుమ్మలపల్లి హరికృష్ణ, మద్దలి సాయిబాబు, కాశరనేని కరుణ, కొణతం సుబ్రహ్మణ్యం, అన్నే ధనయ్య, కె.శివయ్య తదితరులు, ఆశా, అంగన్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.



కానూరులో జన్మభూమి ప్రతిజ్ఞ చేపిస్తున్న జిల్లా కలెక్టర్

పెనమలూరు : జన్మభూమి– మాఊరు సందర్భంగా జరుగుతున్న సభల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ మాత్రమే కాదని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మి కాంతం తెలిపారు. ఐదో విడత జన్మభూమి – మాఊరు కార్యక్రమాన్ని పెనమలూరు మండలం కానూరు గ్రామంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలు ఈ సభలని, వీటిలో ప్రజలందరూ భాగస్వాములై ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాల గురించి తెలుసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సభలో స్థానికి ఎంఎల్ఎ బోడె ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి పేదవాడికీ నివసించేందుకు సొంత గూడు నిర్మిస్తామని తెలిపారు. చంద్రన్న కానుకలను కలెక్టర్ ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా పశు, ఆరోగ్య, విద్య, రైతు, అంగన్వాడీ తదితర శాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. కలెక్టర్ సభికులచే జన్మభూమి ప్రతిజ్ఞ చేపించారు.

తాడిగడపలో సర్పంచి గురజ రవి కుమార్ అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయాధికారి శ్రీనివాసరావు జన్మభూమి సందేశాన్ని చదివారు. సభకు వచ్చిన గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రామ సభల్లో స్పెషల్ ఆఫీసర్ పి.డి కష్ణ కుమారి, డిఎంహెచ్ఒ పద్మజ రాణి, ఎంఆర్ఒ వి.మురళీ కష్ణ, మండల నోడల్ ఆఫీసర్ రామచంద్రరావు, ఎంపిపి బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపిపి కోయ ఆనంద్, తెలుగుదేశం మండల అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, స్థానిక సర్పంచులు తుమ్మల సోమయ్య, గురజ రవి కుమార్, దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కమిటీ సభ్యులు వెలగపూడి శంకరబాబు, తెలుగుదేశం నాయకులు అన్నే గోపాలకష్ణ మూర్తి, షేక్ బుజ్జి, దోనేపూడి రవి కిరణ్, సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, తాడిగడప గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. సిఐ దామోదర్ ఎస్ఐ దుర్గామహేష్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శాంతి భద్రతల పర్యవేక్షణ జరిగింది. **(ప్ర.వి)**

గన్నవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మండల పరిషత్ అధ్యక్షులు పట్రా కవిత అన్నారు. మంగళవారం మండలంలోని బుద్దవరం పంచాయతీ పరిధిలోని దావాజిగూడెంలో జన్మభూమి–మీఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పిటిసి సభ్యులు మరీదు లక్ష్మీదుర్గ మాట్లాడుతూ ప్రజల మధ్యకు వెళ్లడం ద్వారా సమస్యలు తెలుసుకోడానికి ఇదొక వేదిక అవుతుందన్నారు. ఎంపిడిఓ వై.ఇందిరాప్రియదర్శిని ఆద్వర్యంలో జరిగిన సభలో తహశీల్దార్ మాధురి, ఇతర అధికారులు ప్రభుత్వ పథకాలను విశదీకరించారు. ఆతర్వాత ఐసిడిఎస్ ఆద్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాలు చేశారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి గొంది పరంధామయ్య, గ్రామ సర్పంచ్ తిరివీధి మరియమ్మ, ఎంపిటిసి కంభంపాటి సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనువనేష్ పాల్గొన్నారు.



గన్నవరంలో జన్మభూమి కార్యక్రమంలో అధికారులు

తెంపల్లిలో సందడి..

తెంపల్లిలో జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో జనాలు పెద్ద ఎత్తునపాల్గొన్నారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, వ్యక్తిగత సమస్యలపై ధరఖాస్తులు అందించారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ పథకాలను వివరించి సరిపెట్టారు. కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు ఇస్తారని ఆశించిన వారికి నిరాశే మిగిలింది. సర్పంచి నిమ్మకూరి విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, ఇతర అధికారులు పాల్గొన్నారు. **(ప్ర.వి)**

జన్మభూమి పేరుతో ప్రభుత్వం మోసం

గన్నవరం : జన్మభూమిలో కొత్త పింఛన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా పేదలను ప్రభుత్వం మోసం చేస్తోందని వైఎస్ఆర్‌సిపి మహిళా జిల్లా కార్యదర్శి నీలం స్వరూపారాణి విమర్శించారు. మంగళవారం ఆమె విలేకరులతోమాట్లాడుతూ గ్రామాల్లో ఎంతో మంది పింఛన్లు, ఇళ్ల స్థలాల కోసం అర్జీలు పెట్టుకుని ఈ జన్మభూమిలో ఇస్తారని ఆశగా ఉన్నారని, తీరాచూస్తే రిక్త హస్తాలు చూపారని పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రచారానికి తప్ప ప్రజలకు ఉపయోగం లేకుండా ఉందని ఎద్దేవా చేశారు. కేసరపల్లిలో ఇళ్లు తొలగించిన వారికి ప్రత్యామ్నాయంగా స్థలాలు ఇవ్వలేదనిచెప్పారు. ప్రభుత్వ భూములున్నా వాటిని ఇవ్వడానికి రెవెన్యూ అధికారులు ముందుకు రావడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



కృష్ణకుమారితో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సిపిఎం అండతో మరుగుదొడ్లు సాధించుకున్న కాల్వకట్టవాసులు

ప్రజాశక్తి - పెనమలూరు

ఎన్నో సంవత్సరాలుగా మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న తాడిగడప కాల్వకట్ట వాసులు సిపిఎం అండతో జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో సమస్యను సాధించుకున్నారు. తాడిగడప పంచాయతీలో 16 వార్డులకుగాను అధిక శాతం వార్డులు కాల్వకట్ట ఏరియాలో ఉన్నాయి. అధిక జనం అక్కడే నివసిస్తున్నారు. అనేక సంవత్సరాలుగా కాల్వకట్ట మీద నివసిస్తున్న ప్రజానీకానికి రిజిస్ట్రేషన్ భూములు కావనే నెపంతో మరుగుదొడ్లు నిలిపివేశారు. బుధవారం తాడిగడపలో జరిగిన జన్మభూమి సభలో అధికారులను సిపిఎం అండతో కాల్వకట్టల ప్రజానీకం ఓట్లు అయితే కావాలి కానీ మరుగుదొడ్లు ఇవ్వరా అని నిలదీశారు. దీంతో స్పెషల్ ఆఫీసర్ కష్ణకుమారి కాల్వకట్ట వాసులకు కూడ మరుగుదొడ్లు శాంక్షన్ చేస్తామని సభాముఖంగా ప్రకటన చేశారు. దీంతో సిపిఎం నాయకులను సభకు వచ్చిన ప్రజానీకం అభినందించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈసం కోటేశ్వరరావు తాడిగడప పార్టీ శాఖా కార్యదర్శి అన్నవరపు శ్రీనివాసరావు, మద్దినేని సాంబశివరావు ఐద్వా నాయకులు తాతా అరుణకుమారి, తదితరులు నాయకత్వం వహించారు.



మాట్లాడుతున్న కాకుమాని శ్రీనివాసరావు

కళాశాల ప్రతిష్టను పెంచేది విద్యార్థులే

ప్రజాశక్తి - గన్నవరం

ఉత్తమ ఫలితాల ద్వారా వికెఆర్ కీర్తి ప్రతిష్టలను జిల్లా స్థాయిలో మరింత ఇనుమడింపజేయాలని ప్రముఖ తెలుగు కవి, రచయిత డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో బికాం తృతీయ సంవత్సరం ఐదో సెమిస్టర్‌లో నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన అధ్యాపకుల అభినందన సభ నిర్వహించారు. దీనికి వాణిజ్యశాఖాధిపతి జ్యోతి భాస్కర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 49 ఏళ్ల క్రితం గ్రామీణ ప్రాంతంలో స్థాపించబడిన ఈ విద్యాసంస్థలో చదువుకున్న ఎంతో మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా అధ్యాపకులు పని చేయడం విశేషమని చెప్పారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కొడాలి రాజేశ్వరి మాట్లాడుతూ సజ్జెక్టుల వారిగా ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి అధ్యాపకులే నగదు బహుమతులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా భావించి చదువు చెప్పే అధ్యాపకులు ఉండటం మీ అదృష్టమన్నారు. కళాశాల ప్రతిష్టను పెంచేది విద్యార్థులేనని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు అడవి రాణి పాల్గొన్నారు.

నేటి జన్మభూమికి లోకేష్ రాక

ప్రజాశక్తి - పెనమలూరు

మండలంలోని పోరంకి గ్రామంలో బుధవారం జరిగే జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ పాల్గొననున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగే ఈ సభకు ఏర్పాట్లు జరిగినట్లు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గ్రామ సభలు బుధవారం పోరంకి, గంగూరు, 4వ తేదీ గోసాల వణుకూరు, 5వ తేదీ పెనమలూరు, చోడవరం, ఆరో తేదీ యనమలకుదురు, పెద్దపులిపాక గ్రామాల్లో జరుగుతుందని ఎంఆర్ఒ వి.మురళీ కష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెల్‌ఫోన్ సర్వీసింగ్‌పై శిక్షణ

ప్రజాశక్తి - మచిలీపట్నం

స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో సెల్‌ఫోన్ రిపేరు, సర్వీసింగ్‌పై ఉచిత శిక్షణ త్వరలో ప్రారంభిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డి.శ్రీనివాసాచార్యులు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈ నెల రెండో వారంలో సెల్‌ఫోన్ రిపేరుపై శిక్షణ ప్రారంభమవు తోందన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం



నగదు అందిస్తున్న ప్రసాద్

ప్రజాశక్తి - గన్నవరం

కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతూ బహుళ ప్రయోజక సైకిల్ తయారు చేయడానికి కృషి చేస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే వంశీ రూ.25 వేలు ఆర్థిక ప్రోత్సాహం ఇచ్చారు. మంగళవారం అరుణ, రమేష్‌చంద్ ఛారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో తెలుగు యువత మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయప్రసాద్ చేతుల మీదుగా ఇంజనీరింగ్ విద్యార్థులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ, రాష్ట్ర భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. కొత్త ప్రయోగాలు సృష్టించి రాష్ట్రానికి పేరు తేవాలన్నారు. ఆధునిక సైకిల్ తయారీలో ముందుకు వెళు తున్న ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆర్థిక సమస్య రావడంతో ఎమ్మెల్యే చే యూత అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. అల్లాపురంలో నిరుపేద కుటుంబానికి చెందిన స్వప్న మృతి చెందటంతో వంశీ ఆదేశాల మేరకు టిడిపి మండల అధ్యక్షులు పడమట సురేష్ రూ.5వేలు మట్టి ఖర్చులకు ఆమె కుటుంబసభ్యులకు అందించారు.

బిసిల అభ్యున్నతికి టిడిపి కృషి

ప్రజాశక్తి - గన్నవరం

బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు పడమట సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన బిసి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి బిసిల అండతోనే అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అదే రీతిలో పార్టీ కూడా వారి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు పెట్టిందన్నారు. పార్టీ పదవులు, ప్రజాప్రతినిధుల్లోనూ సముచిత స్థానం క ల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు చిమట శ్రీనివాసరావు, గుర్రం బుజ్జి, కనపర్తి వాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎంపికైన జట్టుతో ఎన్‌టిఆర్ వర్సిటీ ప్రతినిధులు

సౌత్ జోన్ క్రికెట్ టోర్నీకి ఎన్‌టిఆర్ వర్సిటీ జట్టు

ప్రజాశక్తి -విజయవాడ స్పోర్ట్స్

ఈ నెల 3 నుండి12వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సౌత్ జోన్ అంతర్ క్రికెట్ టోర్నీకి ఎన్‌టిఆర్ వర్సిటీ జట్టు హాజరుకానుందని వర్సిటీ క్రీడా బోర్డు సెక్రటరీ ఈ.త్రిమూర్తి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రా విశ్వవిద్యాలయంలో జరుగు పోటీలకు ఆయన ఎన్‌టిఆర్ వర్సిటీ జట్టును ప్రకటించారు. జట్టులో కె.వెంకట సాయిరామ్, కె.ఆకాష్, (సిదార్థ మెడికల్ కళాశాల, విజయవాడ), ఆర్.గౌతమ్, ఎస్.వి.ఎస్.సందీఫ్, జి.హర్ష సాయి కృష్ణ (ఎన్‌ఆర్ఐ, చిన్నకాకాని), ఎం.మహేష్, సి.హెచ్.పాండు రంగారెడ్డి (ఏలూరు ఆశ్రం కళాశాల), పి.ఆర్.రోహిత్ (ఏలూరు ఆశ్రం కళాశాల), జె.ఎఫ్.ఫిరోజ్ రోజ్ (అనంతపూర్ కస్తూరి కళాశాల), ఎల్.గోకుల్ సాయి బాలజీ, కె.అశ్విత్ (రాజమండ్రి జిఎస్ఎల్ కళాశాల), జి.సంతోష్ రావు (అమలాపురం కోనసీమ కళాశాల), ఆర్.హరిచరణ్, కె.సాయి గోపినాథ్ (చిన్నకొండూరుపాడు కస్తూరి కళాశాల), ఎస్.వి.ఎస్.షణ్ముఖ్ (విశాఖపట్నం ఆంధ్రా మెడికల్ కళాశాల), జి.ఎస్.వి.ఎస్.సౌమిత్ చౌదరీ (విజయనగరం మహారాజ్ కళాశాల) ఎంపికయ్యారని తెలిపారు. జట్టుకు మేనేజర్‌గీ సిబార్ డెంటల్ కళాశాల పి.డి.ఎం.ఇర్ఫాన్ వ్యవహరించనున్నారని పేర్కొన్నారు.

టేబుల్ టెన్నిస్ పోటీలకు కెకెఆర్ విద్యార్థి

ప్రజాశక్తి -విజయవాడ స్పోర్ట్స్

పోరంకిలోని డాక్టర్ కెకెఆర్ సంవిదా విధ్యాపీఠ్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి.డింపుల్ హనిషా గుజరాత్‌లోని 63వ గేమ్స్ ఫెడరేషన్ జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైందని పాఠశాల పి.డి, కోచ్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-17 విభాగంలో ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరక్టర్ కె.అవినాష్, ప్రిన్సిపల్ సి.హెచ్.వెంకటరావు తదితరులు విద్యార్థినిని ప్రత్యేకంగా అభినందించారని ఆయన పేర్కొన్నారు.

అధికార టిడిపిలో అవినీతి అక్రమాలు

మేయర్ ఆరోపణలే నిదర్శనం

సిపిఎం పశ్చిమ కృష్ణా కార్యదర్శివర్గ సభ్యులు కాశీనాథ్

ప్రజాశక్తి - విజయవాడ

అధికార టిడిపిలో అవినీతి పెరిగిపోయిందని, తనకు తప్ప అందరికీ గ్రూపులున్నాయని, షాపుల లీజు వ్యవహారంలో తాను ఇంకా సంతకం చేయలేదని మీడియా సాక్షిగా నగర మేయర్ కోనేరు శ్రీధర్ స్వయంగా చెప్పడాన్ని చూస్తే ఆ పార్టీలో అవినీతి, అనైక్యత ఎంత తీవ్ర స్థాయిలో ఉన్నాయో స్పష్టమవుతోందని సిపిఎం పశ్చిమ కృష్ణా కార్యదర్శివర్గ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. కార్పొరేషన్‌లోని సిపిఎం చాంబర్‌లో ఆ పార్టీ ఫ్లోర్‌లీడర్ జి.ఆదిలక్ష్మీతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టాడింగ్ కమిటీ అన్నా, కౌన్సిల్ అన్నా మేయర్‌కు గౌరవం లేదని, వాటి సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను బుట్టదాఖలు చేస్తూ, కనీసంగా తీసుకున్న నిర్ణయాలపై మేయర్ సంతకాలు కూడా చేయలేదని స్వయంగా ఆయనే చెప్పడం శోచనీయమన్నారు. ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం వద్ద ఉన్న రెండు చిన్న షాపుల లీజు కేటాయింపు అంశం చుట్టూతే నెలల తరబడి అధికార టిడిపిలో పెద్దఎత్తున గ్రూపు రాజకీయాలు నడుస్తుండటం దారుణమన్నారు. మేయర్, ఆ పార్టీ కార్పొరేటర్ల మధ్య గొడవులకు దారి తీసి, బహిరంగంగా విమర్శలు చేసుకుంటుంటే ఆపార్టీ ఐక్యత ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందన్నారు. షాపుల లీజుల అంశం స్టాండింగ్ కమిటీలో ఆమోదించుకొని, చివరకు ఆ అంశాన్ని రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర మునిసిపల్ మంత్రికి, ఇతర ప్రజాప్రతినిధులకు మేయర్ స్వయంగా లేఖలు రాశానని ఆయనే చెప్పడాన్ని చూస్తే స్టాండింగ్ కమిటీ సమావేశాలకు ఎంతవరకు విలువ ఉందో ఇట్టే అర్థమవుతుందన్నారు. సక్రమంగా పాలన చేయడంలో మేయర్ విఫలమయ్యారని పేర్కొన్నారు. కౌన్సిల్ నిర్వహణలో, కార్పొరేషన్ ఆస్తులు, స్థలాలను కాపాడటంలో మేయర్ ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. అధికార టిడిపిలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు దగ్గర నుంచి కార్పొరేటర్ల వరకు ఎక్కడ ఎంత దొరికితే అంతకాజేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. భవానీపురం మహ్మదీయ కో-ఆప్‌రేటివ్ సొసైటీ దర్గా ప్లాట్స్ బిల్డింగ్ ప్లాన్లు అప్రువల్ అంశాలపై కౌన్సిల్ చేసిన తీర్మానం మార్పు చేసి రికార్డు చేశారని పేర్కొన్నారు. కనకదుర్గా కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లే అవుట్స్ అప్రువల్‌లో వియంసికి ఓపెన్ స్పేస్



సమావేశంలో మాట్లాడుతున్న కాశీనాథ్

స్వాధీనం చేసే దగ్గర నుంచి సింగ్‌నగర్‌లోని రాజీవ్‌నగర్, భవానీపురం కరకట్ట ప్రాంతాల్లోని ఇళ్ల తొలగింపులో అనర్హులకు ఇళ్ల కేటాయింపు వరకు అవినీతి రాజ్యమేలుతోందన్నారు. లిట్టర్ ఫ్రీజోన్స్‌గా పారిశుధ్య పనులు బివిజి సంస్థకు అప్పగించడం, ఆ తరువాత ఆ సంస్థ వదిలి వెళ్లడం, అదే పనిని టిడిపి సానుభూతి పరులైన డ్వాక్వా గ్రూపుల వారికి కేటాయించే అంశంలో కూడా అవినీతి చోటుచేసుకుందన్నారు. కౌన్సిల్ తీర్మానాలు అమలు చేసే దగ్గర నుంచి ప్రతిపక్షాల నోరు నొక్కడం వరకు మేయర్ చేతకాని తనానికి, ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. కౌన్సిల్‌లో తీర్మానాలకే విలువ లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తంచేశారు. ఎంతో చరిత్రగల స్వరాజ్యమైదానం, మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం, రాజీవ్‌గాంధీ స్థలం తదితర 47 ఎకరాల వేల కోట్లు విలువ చేసే ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. పాలనా పరమైన అంశాల్లో విఫలమైన మేయర్ శ్రీధర్ కమిషనర్ దగ్గర నుంచి ఒక స్థాయి అధికారుల వరకు అందరినీ ఇక్కడ నుంచి బదిలీ చేయాలని లేఖల మీద లేఖలు పెట్టడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. అధికార టిడిపి చేసే అవినీతి అక్రమాలకు అడ్డువస్తున్నారనే ఆలోచనతో సమర్థవంతమైన ఏ ఒక్క అధికారినీ ఇక్కడ పని చేయడానికి మేయర్‌కు ఇష్టం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మేయర్ పద్ధతి మార్చుకొని పాలన చేయాలని, లేకపోతే అధికార టిడిపికి నగర ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ కార్పొరేటర్ బి.సత్యబాబు పాల్గొన్నారు.

అలరించిన త్యాగరాజ కీర్తనలు

ప్రజాశక్తి-సత్యనారాయణపురం

భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సంగీత సమ్మండలి వారు నిర్వహిస్తున్న త్యాగరాజ ఆరాధనా సంగీతోత్సవాలు అలరిస్తున్నాయి. దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత, నృత్య కళాశాలలో మంగళవారం త్యాగరాజ కృతులు, కీర్తనలను సంగీత కళాకారులు గానం చేశారు. అండవలి శారద, వీణా కచేరి, హైదరాబాద్‌కు చెందిన రఘురామ్ హరి మాండోలిన్ కచేరి చేశారు. మరో 16 మంది గాత్ర కచేరి చేశారు. చెన్నైకు చెందిన శ్రీవిద్య గాత్రం ఆకట్టుకుంది. మా పాల వెలసి...అసావేరి రాగం, వాడేరా దైవం....కామవర్ధిని రాగం, రామ నీ ఎడ.. ఖరహరప్రియ రాగం, రామా నిన్నే నమ్మినాను ..హుసేనిరాగంలో గానం చేశారు. వయోలిన్‌పై వడ్లమాని మధుసూదన్, మృదంగంపై పారుపల్లి సుబ్బరాయ ఫల్గుణ్ సహకారం అందించారు.



గాత్ర కచేరి చేస్తున్న వడ్లమాని శ్రీవిద్య

క్రీడలతోనే విద్యాభివృద్ధి

శాప్ ఒఎస్‌డి పి.రామకృష్ణ

ప్రజాశక్తి -విజయవాడ స్పోర్ట్స్

క్రీడలతోనే విద్యాభివృద్ధి అని శాప్ ఓఎస్‌డి పి.రామకృష్ణ పేర్కొన్నారు. వన్‌టౌన్ ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న అంతర్ పాఠశాలల క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థల్లోనూ రోజుకు గంటపాటు ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. క్రీడలతో శారీరక ఉల్లాసంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని, తద్వారా విద్యావ్యాప్తికి దోహదపడుతుందని చెప్పారు. హిందూ హైస్కూల్ కమిటీ అధ్యక్షులు రావికింది రామస్వామి మాట్లాడుతూ తమ కమిటీ అధ్వర్యంలో పాఠశాలలు క్రీడల్లో అంతర్ జాతీయ స్థాయిలో అనేక సార్లు ప్రతిభ కనబరిచాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి కెఎల్.మోహన్‌రావు మాట్లాడుతూ తమ కమిటీ ఆధ్వర్యంలో పని చేస్తున్న కొత్తపేట, గాంధీనగర్‌లలోని ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్, మద్ది సుబ్బారావు ఆంగ్ల మాధ్యమం పాఠశాల, ఎస్‌బిఎస్‌ఆర్‌కెఆర్ బాలికల పాఠశాల అన్నింటిని ఏకత్రాటిపైకి తీసుకువచ్చి టగ్ ఆఫ్ వార్, కబడ్డీ పోటీలు నిర్వహించామని, ఆయా పోటిల్లో ప్రథమ స్థానంలో హిందూ పాఠశాలల విద్యారుథలు నిలిచారన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పిఇటి సుంకర లక్ష్మీ, కమిటీ సభ్యులు గోల్ల బాబా విజయ్ కుమార్, కొత్త నాగేశ్వరరావు, మద్ది సుబ్బారావు, శ్రీరాం రాధాకృష్ణ మూర్తి, కొత్త వెంకటేశ్వరరావు, కనిగిచర్ల శంకరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సింహాద్రి రమేష్, డి.పూర్ణచంద్రరావు, సుంకర లక్ష్మీ, ఎం.వి.సత్యప్రసాద్, మోహనలక్ష్మీ, దుర్గా, దుర్గాప్రసాద్‌లు, కెబిఎన్ పొట్టి శ్రీ రాములు ఇంజినీరింగ్ కళాశాల వ్యాయామ అధ్యాపకులు హేమ చంద్రరావు, విక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న రామకృష్ణ

అచ్చిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- భవానీపురం

ప్రముఖ జ్యోతిష్యులు, దైవజ్ఞరత్న డాక్టర్ కోనాల అచ్చిరెడ్డి 62వ జన్మదిన వేడుకలు భవానీపురంలోని సాయి త్రిశక్తి నిలయంలో మంగళవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి వైసిపి నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు, జనసేన నాయకులు పోతిన వెంకట మహేష్, ప్రముఖ జర్నలిస్టు తుర్లపాటి కుటుంబరావు, సిద్ధాంతి శ్రీనివాసరెడ్డి, పిళ్ళా ప్రసాద్ తదితరులు హాజరై అచ్చిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పలువురికి పంచారు. అనంతరం వెలంపల్లి మాట్లాడుతూ జ్యోతిష్య, సంఖ్య, హస్తసాముద్రిక శాస్త్రాలలో దాదాపు 300లకు పైగా గ్రంథాలు రచించిన అచ్చిరెడ్డి మరెన్నో గ్రంథాలను రచించాలని కోరారు. తుర్లపాటి కుటుంబరావు మాట్లాడుతూ అచ్చిరెడ్డి సామాజిక సేవలో సైతం తనదైన ముద్రవేశారని కొనియాడారు. పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అన్ని కులాలు, మతాల వారికి సేవలు అందిస్తున్న అచ్చిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎం.వి.భాస్కరరావు, అనుమలశెట్టి జ్యోతి, శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.



అచ్చిరెడ్డికి అభినందనలు తెలుపుతున్న తుర్లపాటి కుటుంబరావు